17.04_Thur-Tharanam 1-8.qxd 4/16/2024 7:43 PM Page 1




www.tharanam.net

# తరణం
# THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**బుధవారం** ఏప్రిల్ 17,2024

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువుచైత్ర మాసం - శుక్ల పక్షంతిథి:నవమి సా5.26 వరకువారం:బుధవారం(సౌమ్యవాసరే) నక్షత్రం:పుష్యమి ఉ 7.40 వరకుయోగం:శూలం రా1.49 వరకుకరణం:కౌలువ సా5.26 వరకువర్జ్యం:రా9.31 - 11.15దుర్ముహూర్తము:ఉ 11.34 - 12.23అమృతకాలం:లేదురాహుకాలం:మ12.00 - 1.30యమగండ/కేతుకాలం:ఉ7.30 - 9.00

మీకు, మీ కుటుంబ సభ్యులకు

శ్రీరామనవమి శుభాకాంక్షలు

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 193 వైఎస్ఆర్/కడప బుధవారం 17 ఏప్రిల్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 193 YSR/KADAPA Wednesday, 17 April 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# జైలు నుంచే పాలన.. వారానికి ఇద్దరు మంత్రులతో కేజ్రీవాల్ సమీక్ష

ఢిల్లీ: ఏప్రిల్ 16 (తరణం బ్యూరో)మార్చి 21న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసింది. తీహార్ జైలులో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ప్రతి వారం ఇద్దరు మంత్రులతో సమావేశమై వారి శాఖల పనుల పురోగతిని సమీక్షిస్తారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తెలిపింది.పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి 'సందీప్ పాఠక్' రాబోయే రోజుల్లో వివిధ శాఖల పనితీరును సమీక్షించేందుకు ముఖ్యమంత్రి కార్యాచరణ ప్రణాళికను వెల్లడించారు. వచ్చే వారం నుంచి ముఖ్యమంత్రి ప్రతి వారం ఇద్దరు మంత్రులను జైలుకు పిలుస్తారని.. అక్కడే వారి శాఖల పనిని సమీక్షించి వారికి మార్గదర్శకాలు, ఆదేశాలు ఇస్తారని పాఠక్ చెప్పారు.ఢిల్లీ ముఖ్యమంత్రిని వారానికి రెండుసార్లు కలిసేందుకు అనుమతించిన సందర్శకుల జాబితాలో మంత్రులు అతిషి, కైలాష్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్ ఉన్నారు. అయితే పార్టీ ఎమ్మెల్యేలు తమ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అర్థం చేసుకోవాలని కేజ్రీవాల్ కోరారని పాఠక్ చెప్పారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఏ సమస్యనైనా ఎమ్మెల్యేలు



పరిష్కరించేందుకు ప్రయత్నించాలి. ఎమ్మెల్యేలు మునుపటి కంటే రెట్టింపు కష్టపడి పనిచేయాల్సి ఉంటుందని కేజ్రీవాల్ పేర్కొన్నట్లు.. పాఠక్ వెల్లడించారు.

# అమేథీ నుంచి పోటీ!.. రాబర్ట్ వాద్రా కీలక వ్యాఖ్యలు

మథుర: ఏప్రిల్ 16(తరణం బ్యూరో)కాంగ్రెస్ అగ్ర నేత 'రాహుల్ గాంధీ' అమేథీ నుంచి పోటీ చేయనున్నట్లు గతంలో కొన్ని వార్తలు నెట్టింట్లో చక్కర్లు కొట్టినప్పటికీ.. ఆయన వయనాడ్ నుంచి పోటీ చేస్తున్నట్లు స్పష్టమైంది.ప్రశ్నార్థకంగా మారిన అమేథీ నుంచి ప్రియాంక గాంధీ భర్త 'రాబర్ట్ వాద్రా' పోటీ చేయనున్నట్లు ఇప్పటికే పేర్కొన్నారు.అమేథీ ప్రజలు తమకు ప్రాతినిధ్యం వహించాలని కోరుకుంటున్నారని, సరైన సమయంలో లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థిగా నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్‌ని సందర్శించి, లార్డ్ బాంకే బిహారీని దర్శనం చేసుకున్న తరువాత ఈ వ్యాఖ్యలు చేశారు.రాబర్ట్ వాద్రా విలేకరులతో మాట్లాడుతూ.. తాను కూడా రాజకీయాల్లోకి వస్తానని, దేశంలో మార్పు వాతావరణం నెలకొందని అన్నారు. తన కుటుంబం మొత్తం దీనిపై శ్రద్ధగా పని చేస్తుందని తెలిపారు. తాను రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నా, పాల్గొనలేకపోయినా.. దేశం కోసం, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తానని చెప్పారు. దేశంలో లౌకిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తూనే ఉంటామని వాద్రా చెప్పారు.అమేథీ నుంచి అభ్యర్థిగా పోటీ చేయాలనే ప్రశ్నపై దేశంలోని ప్రతి మూలలో చర్చలు జరుగుతున్నాయని వాద్రా అన్నారు. ఇది ప్రజల పిలుపు. వారి కష్టాన్ని తాను అర్థం చేసుకున్నానని చెప్పారు.నేను వారికి ప్రాతినిధ్యం వహించాలని, వారి ప్రాంతానికి వెళ్లి వారి సమస్యలు వినాలని వారు కోరుకుంటున్నారు. సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటాను, ప్రస్తుతం తొందరపడటం లేదని ఆయన అన్నారు. అన్నారు. వాద్రా వెంట యూపీ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ మాజీ నేత ప్రదీప్ మాథుర్

ఉన్నారు.ఒక వ్యక్తికి ఏ సమస్య వచ్చినా తన దేవుణ్ణి స్మరించుకుంటాడన్నారు. కష్టాల్లో ఉన్న వ్యక్తి భగవంతుడిని స్మరించుకుంటే ధైర్యం పెరుగుతుందని.. అందుకే మతం పేరుతో వివక్ష రాజకీయాలు చేయకూడదని వాద్రా అన్నారు.బీజేపీ 'వివక్ష రాజకీయాలు' చేస్తున్న



పార్టీ అని ఆరోపించిన ఆయన, కాంగ్రెస్‌ను సనాతన్ వ్యతిరేకి అని అనడం బీజేపీ సొంత పబ్లిసిటీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్, కూటమిని గెలిపించేందుకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ చాలా కష్టపడుతున్నారని చెప్పారు. దేశంలో సంతోషం, శాంతి నెలకొనాలని బాంకే బిహారీకి ప్రార్థిస్తున్నానని, రాహుల్, ప్రియాంక కచ్చితంగా విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు.అమేథీ, రాయ్‌బరేలీ అభ్యర్థులను కాంగ్రెస్ ఇంకా ప్రకటించలేదు. ప్రియాంక గాంధీ సోదరుడు రాహుల్ గాంధీ మళ్లీ అమేథీ నుంచి పోటీ చేస్తారనే ఊహాగానాలు ఇప్పటికీ వినిపిస్తున్నాయి. దీనిపైనా అధికారిక ప్రకటన వెలువడలేదు. 2019లో రాహుల్ గాంధీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. ఇప్పుడు కూడా బీజేపీ స్మృతి ఇరానీనే మళ్ళీ పోటీకి దింపింది.

# కవితకు బ్యాడ్ టైమ్.. బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

ఢిల్లీ: ఏప్రిల్ 16 (తరణం బ్యూరో)నేడు ఈడీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రెగ్యులర్ బెయిల్‌పై విచారణ మరోసారి వాయిదా పడింది. న్యాయమూర్తి కావేరీ భవేజా సెలవులో ఉండటం బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈనెల 22వ తేదీకి వాయిదా వేశారు.ఈనెల 22వ మధ్యాహ్నం పిటిషన్‌పై విచారణ జరుగనుంది. ఇక, రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌లో భాగంగా కవిత.. ఈ కేసులో తన పాత్రకు సంబంధించి ఎలాంటి ఆధారాలులేవని పేర్కొన్నారు. తనపై అక్రమంగా కేసు పెట్టారని చెప్పుకొచ్చారు. అలాగే, నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా చేసుకుని తనను లిక్కర్ కేసులో ఇరికించారని కవిత చెప్పుకొచ్చారు. తన పాత్రకు సంబంధించి ఎలాంటి సాక్ష్యాలు లేవని పేర్కొన్నారు. మరోవైపు.. కవిత వాదనలను ఈడీ అధికారులు వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలో ఈడీ వాదనలు ఇలా ఉన్నాయి..'కవిత లిక్కర్ కేసులో కింగ్ పిన్ అని, ఆప్-సౌత్ గ్రూపునకు మధ్య కవిత దళారీగా వ్యవహరించారు. లిక్కర్ స్కాంలో భాగంగా రూ.100కోట్ల ముడుపుల వ్యవహారంలో కవితదే కీలక పాత్ర. ఇండో స్పిరిట్ ద్వారా తిరిగి ముడుపులు వసూలు చేశారు. కిక్ బ్యాగ్స్ చేరవేతలో కవిత కీలకంగా ఉన్నారు. సాక్ష్యాలు దొరకకుండా కవిత తన



ఫోన్‌లో డేటాను డిలీజ్ చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే, ఈడీ నోటీసులు ఇచ్చాక వాట్సాప్ డేటాను డిలీట్ చేశారు. డిజిటల్ ఆధారాలు లేకుండా ముందు జాగ్రత్తపడ్డారు. కవితా చాలా పలుకుబడి ఉన్న వ్యక్తి. ఆమెకు నోటీసు ఇచ్చిన వెంటనే అరుణ్ పిళ్లై తన వాంగ్మూలం ఉపసంహరించుకున్నారు. అరుణ్‌ను బెదిరించి వాంగ్మూలం ఉపసంహరించుకునేలా చేశారు. ఆమెకు బెయిల్ ఇస్తే సాక్షులకు ప్రభావితం చేయగలరు. సాక్ష్యాలను ధ్వంసం చేస్తారు. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో కవితకు బెయిల్ ఇవ్వకూడదు' అని కోరుతున్నారు.

# మోదీ.. సంపన్నులకు ఓ సాధనం'.

## . రాహుల్ విమర్శలు

కోజికోడ్: ఏప్రిల్ 16 (తరణం బ్యూరో)దేశంలోని కొంతమంది సంపన్న వ్యాపారవేత్తలకు ప్రధాని నరేంద్ర మోదీ ఓ సాధనంగా మారారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు.వారి బ్యాంకు రుణాలు మాఫీ చేశారంటూ ఆరోపించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కోజికోడ్‌లోని కొడియత్తూర్‌లో కాంగ్రెస్ ఏర్పాటుచేసిన బహిరంగ ర్యాలీలో పాల్గొన్న వేళ ఈ వ్యాఖ్యలు చేశారు.''దేశంలోని అత్యంత సంపన్న పారిశ్రామికవేత్తలకు ప్రధాని మోదీ సాధనంగా మారారు. వారి రుణాలను మాఫీ చేయించారు. ఇప్పటి వరకు 20-25 మందికి దాదాపు రూ.16 లక్షల కోట్లు ఇచ్చారు. భారత్‌లో రైతు సమస్యలపై ఆయన అసలు మాట్లాడరు. నిరుద్యోగం, ధరల పెరుగుదల వంటి అంశాలను ప్రస్తావించరు. భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రంలోని భాజపా, ఆర్ఎస్ఎస్ తీవ్రంగా



ప్రయత్నిస్తున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల ముందు దేశంలో ఉన్న అతి పెద్ద సమస్య ఇది" అని తీవ్ర ఆరోపణలు చేశారు.ఎన్నికల బాండ్ల విధానంపై స్పందించిన రాహుల్.. ఇవి ప్రధాని మోదీ దోపిడీకి రూపమన్నారు. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం వయనాడ్ ఎంపీగా వ్యవహరిస్తున్న రాహుల్‌గాంధీ మళ్లీ అదే స్థానం నుంచి బరిలోకి దిగారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన ఆయన 4,31,770 ఓట్లతో విజయం సాధించారు. 20 ఎంపీ స్థానాలున్న కేరళలో ఏప్రిల్ 26న పోలింగ్ జరగనుంది.

# సివిల్స్ ఫలితాల్లో మెరిసిన తెలుగు తేజాలు




ఢిల్లీ: ఏప్రిల్ 16 (తరణం బ్యూరో)యూపీఎస్సీ సివిల్స్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇందులో 1,016 మంది ఎంపికయ్యారు. ఆదిత్య శ్రీవాత్సవకు మొదటి ర్యాంకు, అనిమేష్ ప్రధాన్‌కు రెండో ర్యాంకు, దోనూరి అనన్యరెడ్డికి మూడో ర్యాంకు దక్కింది.ఇక ఈ యూపీఎ￼స్సీ ఫలితాల్లో వరంగల్‌కు చెందిన ఇద్దరు సెలక్ట్ అయ్యారు.ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు ర్యాంకుల పంట పండింది. మొత్తం 1,016 మంది ఎంపికయితే.. అందులో తెలుగు అభ్యర్థులు కనీసం 50కి పైగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముగ్గురికి ర్యాంకులు వచ్చాయి. వరంగల్ నగరానికి చెందిన జయసింహారెడ్డికి 103వ ర్యాంకు వచ్చింది. గీసుకొండ మండలం అనంతరం గ్రామానికి చెందిన సయింపు కిరణ్‌కు 568 ర్యాంకు వచ్చింది. శివనగర్ కు చెందిన కోట అనిల్ కుమార్‌కు 764వ ర్యాంకు వచ్చింది. జయసింహారెడ్డికి వచ్చే అవకాశ వచ్చే అవకాశం ఉంది.గతేడాది మే 28వ తేదీన యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్ష జరిగాయి. ప్రిలిమ్స్ పరీక్షల అనంతరం మేయిన్స్ పరీక్షలు సెప్టెంబర్ 15, 16, 17, 23, 24 తేదీల్లో జరిగాయి. మేయిన్స్ పరీక్షల ఫలితాలను డిసెంబర్ ఎనిమిదో తేదీన విడుదల చేశారు. అనంతరం జనవరి రెండో తేదీ నుంచి ఏప్రిల్ రెండు నుంచి ఏప్రిల్ తొమ్మిదో తేదీ వరకు ఇంటర్వ్యూలు జరిగాయి. నేడు తుది ఫలితాలు వెలువడ్డాయి.

# భాజపాను గెలిపించేది కాంగ్రెసే:

## గులాం నబీ ఆజాద్ ఆసక్తికర వ్యాఖ్యలు



శ్రీనగర్: ఏప్రిల్ 16 (తరణం బ్యూరో)కాంగ్రెస్ ను ఉద్దేశించి డెమొక్రాటిక్ ప్రొగ్రెసివ్ ఆజాద్ పార్టీ అధినేత గులాం నబీ ఆజాద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారుకొన్నిసార్లు ఆ పార్టీని చూస్తే.. విచిత్రమైన భావన కలుగుతుందన్నారు.''భాజపాతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుందేమోనని కొన్నిసార్లు నాకు అనుమానం వస్తుంటుంది. పార్టీలో సంస్థాగతమైన మార్పు కోసం గతంలో 23 మంది నేతలు పోరాడారు. కానీ, అగ్రనాయకత్వం వారి మాటలు వినిపించుకోలేదు. సమస్యలు లేవనెత్తినప్పుడు.. మేమంతా భాజపా భాష మాట్లాడుతున్నామని విమర్శించేది. కానీ ఆ పార్టీనే భాజపాను గెలిపించాలని కోరుకుంటున్నట్లు నాకు చాలాసార్లు అనిపించింది" అని ఆజాద్ మీడియాతో వ్యాఖ్యానించారు. ఈ దేశంలో పేదరికం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం ప్రధాన సమస్యలని ఆయన పేర్కొన్నారుసుమారు రెండేళ్ల క్రితం ఆజాద్ కాంగ్రెస్‌ను వీడారు. అప్పట్లో అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన రాకతో పార్టీ పతనం మొదలైందని మండిపడ్డారు. పరిణతి లేని ఆయన నాయకత్వం వల్లే భారమైన హృదయంతో పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్‌లో సంస్థాగత మార్పులు తేవాలని, క్షేత్రస్థాయి నుంచి ప్రక్షాళన చేయాలని అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తూ కొందరు సీనియర్లు (జీ-23 గ్రూపు) సోనియా గాంధీకి గతంలో లేఖ రాశారు. అది అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. ఆ నాయకుల్లో ఆజాద్‌తో పాటు కపిల్ సిబల్ వంటి వారు ఉన్నారు.ఇదిలా ఉంటే.. జమ్మూకశ్మీర్‌లోని అనంతనాగ్- రాజౌరీ స్థానం నుంచి ఆజాద్ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ పడుతున్నారు. పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ సైతం ఇక్కడి నుంచే తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. వీరిద్దరూ మాజీ సీఎంలే. ఇక్కడున్న ఐదు లోక్‌సభ స్థానాలకు ఐదు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి

# జగన్ కు జై కొట్టిన కొండాయపల్లె ప్రజలు

## కొండాయపల్లె మొత్తం వైసీపీ మయం.
## నియోజకవర్గంలో సత్తా చాటుతున్న సాయన్న.
## రవీంద్రనాథ్ రెడ్డి సాయినాథ్ శర్మలకు
## మంగళ హారతులతో ఘనస్వాగతం





కమలాపురం, ఏప్రిల్ 16(తరణం విలేకరి)కమలాపురం నియోజకవర్గంలో వైసీపీలో చేరికల పరంపర రోజు రోజుకు సునామీని మరిపిస్తోంది . కమలాపురం మండలంలోని కొండాయపల్లి గ్రామపంచాయతీ కేంద్రం లో సర్పంచ్, పావని ఉప సర్పంచ్ చెప్పలి రమేష్ గ్రామ నాయకులు బుసిరెడ్డి మహేశ్వర రెడ్డి గుండం చంద్రశేఖర్ రెడ్డి శ్రీనివాసుల రెడ్డి మాజీ సర్పంచ్ మాజీ వార్డ్ మెంబర్ లతో సహా గ్రామంలో ఐదు కుటుంబాలు మినహా గ్రామం మొత్తం కమలాపురం నియోజకవర్గ ప్రజాసేవకుడు వైసీపీ నాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో శాసనసభ్యుడు రవీంద్రనాథ్ రెడ్డి సమక్షంలో వైసీపీకి సంపూర్ణ మద్దతు పలికారు. సోమవారం సాయంత్రం కొండాయ పల్లెలో గ్రామస్తులు స్వచ్ఛందంగా వైసీపీలో చేరడానికి ఏర్పాటుచేసిన సమావేశంలో శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి నియోజకవర్గ ప్రజానాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరు కాగా వైసీపీ మండల నాయకులు ఉత్తమారెడ్డి రాజశేఖర్ రెడ్డి సుబ్బారెడ్డి ప్రసాద్ రెడ్డి తదితరలు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. గ్రామంలో గత అనేక దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి విశిష్టమైన పట్టు ఉండేది అయితే ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల కారణంగా సాయినాథ్ శర్మ వైసీపీ లోకి చేరడంతో గ్రామం మొత్తం నాలుగైదు కుటుంబాలు మినహా తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీకి మద్దతు పలకడం కమలాపురం ప్రాంతంలో సంచలనం రేపుతోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరడం చాలా ఆనందంగా ఉందన్నారు. గ్రామస్తులు అందరికీ సాయినాథ్ శర్మతో పాటు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ప్రజల ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని నిజాయితీగా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల పట్ల పేద ప్రజల ఆపద్బాంధవుడిగా ప్రజలు గుర్తించి ఆయనను మరలా ముఖ్యమంత్రి చేయడానికి గ్రామస్తులు స్వచ్ఛందంగా మద్దతు పలకడం వైసీపీకి శుభపరిణామన్నారు. కమలాపురం నియోజకవర్గ ప్రజాసేవకుడు కాశీభట్ల సత్యసాయినాథ్ శర్మ మాట్లాడుతూ కడప జిల్లా వాసిగా జగన్మోహన్ రెడ్డి సాహసోపేత నిర్ణయాలు ప్రజా సంక్షేమ పథకాలు తమకు నచ్చి ప్రజలందరితో కలిసి ఎటువంటి డిమాండ్లు లేకుండా భేషరతుగా వైసిపి లో చేరామన్నారు. గ్రామంలో దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను వైసీపీ మరలా అధికారంలోకి రాగానే మొదటి ప్రాధాన్యత కింద పరిష్కరించాలని సాయినాథ్ శర్మ శాసనసభ్యుడు రవీంద్రనాథ్ రెడ్డికి విన్నవించారు. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందే సాక్షాత్ రాష్ట్ర ముఖ్యమంత్రి మీద దాడి చేస్తుందంటే ఇక అధికారం వస్తే సామాన్య ప్రజలు ఎవరు తెలుగుదేశం పార్టీ పాలనలో బ్రతికి అవకాశం

ఉండదన్నారు. ప్రజలందరూ చైతన్యవంతులై జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి పీఠంపై కొనసాగేలా ప్రతి వ్యక్తి శక్తిగా పనిచేయాలన్నారు. తనతోపాటు వైసీపీకి మద్దతు పలికిన తన ఆత్మీయ అభిమానులందరికీ ఎల్లప్పుడూరుణపడి ఉంటానన్నారు. ఎంపిటిసి నాగరాజ చారి మాట్లాడుతూ తాము నీతికి నిజాయితీకి అండగా నిలిచామన్నారు. సాయినాథ్ శర్మ వెంట తాము ఎన్ని కష్టాలు నష్టాలు ఎదురైనా నడవడానికి సిద్ధం గ ఉన్నామన్నారు. మైనారిటీ నాయకులు గౌస్ లాజం షెక్షావల్లి షుకూర్ ఎస్ సి నాయకులు రమేశ్ రాజా శ్రీనివాసులు చంద్రపాల్,చంటి సుబ్బన్న గ్రామ పంచాయతీ నాయకులు దేశం జగన్నాథ్ రెడ్డి కృష్ణయ్య వెంకటసుబ్బయ్య పంగా నారాయణ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి, ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డిని గెలిపిస్తా

## కాపులంతా ఏకం.. వైసీపీ గెలుపే లక్ష్యం..
## పండుగాయల రత్నాకర్



రాజంపేట.ఏప్రిల్. 16 తరణం (ప్రతినిధి)రాజంపేట వైయస్సార్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర నాగ రెడ్డిని పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి విదున్ రెడ్డిని గెలిపించడం జరుగుతుందనినాకు అమెరికా వైసిపి ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పండుగాయల రత్నాకర్ అన్నారు. మంగళవారం రాజంపేట పట్టణంలోని పాత బస్టాండ్ కోడలు వద్ద

ఉండే శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద నార్త్ అమెరికా ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పండుగాయల రత్నాకర్ ఆధ్వర్యంలో రాజంపేట నియోజకవర్గంలోని కాపులంతా ఏకమయ్యారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, రాజంపేటలో ఆకేపాటి అమరనాథరెడ్డిని ఎమ్మెల్యేగా, మిథున్ రెడ్డిని ఎంపీగా బారీ మెజార్టీ గెలుపే లక్ష్యంగా కాపులంతా ఏకమై పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, కాపు నాయకుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవికుమార్, సన్ శెట్టి నవీన్ కుమార్, షేక్ అబ్దుల్ మునాఫ్, పెంచలయ్య నాయుడు, దండు గోపి, సుబ్బరాజు తదితర వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# విద్యార్థి ఆత్మహత్యపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి

## టిఎన్ఎస్ఎఫ్,ఏబీవీపీ డిమాండ్



రాజంపేట.ఏప్రిల్.16(తరణంప్రతినిధి)రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ కోడూరు మల్లికార్జునతో కలిసి మంగళవారం విద్యార్థిని రేణుక మృతదేహాన్ని పరిశీలించిన టీ ఎన్ ఎస్ ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలి శివకుమార్.విద్యార్థి మృతి పై పలు అనుమానాలు వ్యక్తం చేసిన పోలి శివకుమార్.ఆత్మహత్యలకు నిలయంగా అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల మారిందన్నారు.తక్షణమే అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలకి యూనివర్సిటీ స్థాయి గుర్తింపు రద్దు చేయాలని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అన్నమా చార్య ఇంజనీరింగ్ కళాశాలలో గత కొన్ని సంవ్సరాలుగా ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్న యాజమాన్యం శ్రద్ధ తీసుకోవడంలో పూర్తి గా విఫలం చెందారన్నారు.

# వర్సిటీ'ల ఉద్యోగులకు జీతాలేవీ.

## కామనురు శ్రీనివాసులురెడ్డి



కమలాపురం, ఏప్రిల్ 16(త రణం విలేకరి)రాష్ట్రంలో దాదాపు 2, 50 లక్షల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు. ఏళ్ల నుంచి పని చేస్తున్నా.. క్రమబ ద్దీకరించడం లేదని.. మీ వల్ల కాకపోతే నాకు అప్పగించాలని ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు జగన్మోహన్రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అది కారంలోకి వచ్చి అయిదేళ్లు అయిన హామీని సీఎం అమలు చేయలేదు. సీఎం అయ్యాక క్రమబద్ధీకరించకుండా.. వేతనాలు పెంచకుండా తీవ్ర ఇబ్బందు లకు గురిచేశారు. ఈరోజు కమలాపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డిమాట్లాడుతూజిరాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య, మత్స్య విశ్వవిద్యాలయాల పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులందరికీ జీతాలు పెండింగ్ పడ్డాయి. ఏప్రిల్ 16 వచ్చినా మార్చి నెల జీతం ఇవ్వలేదు. రిటైరైన ఉద్యోగులకు పెన్షన్ సొమ్ము కూడా పడలేదు. కాంట్రాక్ట్ సిబ్బందికైతే రెండు నెలల నుంచి వేతనాలు అందలేదు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానా ఖాళీ కావ డమే ఇందుకు కారణమని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. కానీ అరకొర వేతనాలతో పని చేసే తమకు రెండు నెలలు డబ్బులు లేకపోతే.. ఎంత ఇబ్బంది పడతామో ప్రభుత్వానికి అర్థం కావట్లేదని కాంట్రాక్ట్ సిబ్బంది మండి పడుతున్నారు. విశ్వవిద్యాలయాల్లో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు ఏపీ ఆప్కాస్లో నమోదైన ఔట్సోర్సింగ్ సిబ్బందికి ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలి స్తున్నట్లు ప్రభుత్వ పెద్దలు గొప్పలు చెబుతున్నారు. కానీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి కూడా వేతనాలు ఆలస్యం కావడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. రూ.18-21 వేలకు పని చేసే తమకు కూడా వేతనాలు ఆలస్యం చేయడం పై నిరసన వ్యక్తం చేస్తున్నారు. పశువైద్య విశ్వవిద్యాలయ ఉద్యోగులకు గత నెల 20న జీతభత్యాలు, పెన్షన్ల కోసం రూ.23.61కోట్ల విడుద లకు పరిపాలనా అనుమతి ఇచ్చినా.. నిధుల్ని వెనక్కి తీసుకున్నారని తెలిసింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం రమేష్ , సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదాలపై అవగాహన కరపత్రాలు పంపిణీ మూడవరోజు



లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 16 తరణం విలేఖరిఅగ్నిమాపక వారోత్సవాలోని భాగంగా 3వ రోజు న అగ్ని మాపక సిబ్బంది కేంద్రం నుండి కరపత్రాలను పంచుతూ విశ్వ భారతి స్కూల్ నందు గ్యాస్ ప్రమాదాలపై అవగాహనా కల్పించి ఒక వేళా ప్రమాదం జరిగితే ఎలా ఎదురుకోవాలో వారికీ గ్యాస్ డెమో చూపించి వారితోనే గ్యాస్ ఫైర్ ను ఎలా కట్టడి చేయాలో వారికీ తెలిపి వారితో చేయంచడమైనది వచ్చిన విద్యార్థులు మాకు ఉపయోగంగా తెలియచేసారు మరియు విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు అగ్ని మాపక వారోత్సవాల గురించి తెలియచేసి ప్రమాదం సంభవిస్తే వెంటనే స్టేషన్ కు ఫోన్ చేయాలనీ ఫోన్ నంబర్స్08567 234199 మరియు 101 టోల్ ఫ్రీ నెంబర్ తెలియ చేయడమైనది . విశ్వ భారతి స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు సిబ్బంది ఎం . సునీల్ నాయక్ ,ఎం. ఆనంద్ ఆర్ చంద్రశేఖర్, కే. నాగేశ్వర్ ,ఎం .సాయి బాబా బి సుదర్శన్ రెడ్డి ఇంచార్జ్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పాల్గొన్నారు

# టిడిపి కి మద్దతిచ్చిన గ్రానైట్ హమాలీ యూనియన్.

## ఎన్డిఏ కూటమి అభ్యర్థులు విజయానికి రైతులు మద్దతు ఇవ్వాలి.
## మదనపల్లి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య.



మదనపల్లి ఏప్రిల్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తెలుగుదేశం పార్టీ కి గ్రానైట్ హమాలీ యూనియన్ మద్దతు ప్రకటించింది. మంగళవారం స్థానిక మదనపల్లి పట్టణం గొల్లపల్లి సర్కిల్ గ్రానైట్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సభ్యుల కోరిన మేరకు మదనపల్లి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో గ్రానైట్ హమాలీ ఆసోసియేషన్ సభ్యులు

ఉమ్మడి పార్టీ ల నుండి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా కు సైకిల్ గుర్తు కు మరియు బిజెపి రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు పువ్వు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది. ఉమ్మడి పార్టీ ల ఎన్డిఏ ప్రభుత్వం అధికారం లోకి వస్తే నే హమాలీ లకు ఎంతో మంచి జరుగు తుందన్నారు. పేదల పక్ష పాత ప్రభుత్వం రాష్ట్రం లో చంద్రబాబు నాయుడు, కేంద్రం లో నరేంద్ర మోదీ తో సాకారం అవుతుందన్నారు. కావున రాష్ట్రం లో టిడిపి ని గెలిపించి చంద్రబాబు ను ముఖ్య మంత్రి చేసుకోంటే ఉమ్మడి ప్రభుత్వం లో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి మనకు అండగా ఉంటారన్నారు. అలాగే కేంద్రం లో బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు. కార్మికులు కర్షకులు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని ఉమ్మడి ప్రభుత్వం నిజం చేస్తుందని చెప్పారు. హమాలీలు యూనియన్ అధ్యక్షులు రెడ్డప్ప, శంకర, మస్తాన్, మహేష్ లు మద్దతు తెలిపారు. అనంతరం మదనపల్లి టొమోటో మార్కెట్ యార్డ్ నందు జరిగిన సమావేశానికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ రైతుల సంక్షేమ ప్రభుత్వం కావాలంటే టిడిపి అధికారం లోకి రావాలన్నారు. అప్పుడే టొమోటో కు మద్దతు ధరలు, ఇతర ప్రాంతాలకు ఎగుమతు లు జరుగుతాయని పేర్కొన్నారు. కావున రైతులంతా తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించి చంద్రబాబు ప్రభుత్వాన్ని షాజహాన్ బాషా ను గెలిపించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాగరాజ, ముదిమడుగు రాంమూర్తి రజక సంఘం నాయకులు రెడ్డప్ప, మునిరత్న, నాగరాజు, హరిబాబు, రైతులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తేనే పేదల జీవితాల్లో వెలుగులు కొనసాగుతాయి.

## జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా వెల్లడి.

మదనపల్లె ఏప్రిల్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : పేదల జీవితాల్లో వెలుగులు కొనసాగాలంటే మళ్లీ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా పేర్కొన్నారు. మంగళవారం మదనపల్లి పట్టణం 14 వ వార్డు నందు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మదనపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిస్సార్ అహ్మద్ ల గెలుపు కోసం అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మన్ ఎస్.ఏ. కరీముల్లా, వార్డు కౌన్సిలర్ షేక్ షబానా ల సంయుక్త ఆధ్వర్యంలో రెండవ రోజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తోలుత స్థానిక 14వ వార్డు పరిధిలో శేష్ మహల్ థియేటర్ సమీపంలో గల వినాయక స్వామి ఆలయం నందు ముందుగా అభ్యర్థుల గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ ఏ కరీముల్లా మాట్లాడుతూ నవరత్నాలు సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూర్చింది జగనన్న ప్రభుత్వం మాత్రమే అన్నారు. పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్సార్సీపిని ఆదరించా లన్నారు. పెద్ద మొత్తంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. సచివాలయం వాలంటీర్లు వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిట కే పరిపాలన తీసుకువచ్చిన నాయకుడు జగన్ అని పేర్కొన్నారు. ఆడ పడుచుల అభివృద్ధి, విద్య వైద్య రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం తో పాటు ఎపి అభివృద్ధి జరగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కౌన్సిలర్ షేక్ షబానా మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం లో మహిళల అభివృద్ధి కి ప్రాధాన్యత, రక్షణ ఇవ్వడం తో పాటు ఆర్థిక భద్రత, సొంత ఇంటిని సాకారం చేశారన్నారు. అనంతరం





ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ వైసీపీకి ఓటు వేయాలంటూ ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్య క్రమంలో రియాజ్, బాబాజాన్, నూర్ మొహిద్దిన్ ఖాన్, రఫీ, కమల్ ఖాన్, తాజ్ బాషా, మారెన్న, రమాదేవి లు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం



ఒంటిమిట్ట ఏప్రిల్ 16 తరణం విలేఖరి ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏప్రిల్ 22న నిర్వహించనున్న సీతారాముల వారి కళ్యాణం సందర్భంగా చేపట్టవలసిన బందోబస్త్ ఏర్పాట్లను జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ మంగళవారం పరిశీలించారు. సీతారాముల కల్యాణానికి పలువురు ప్రముఖులు రానున్న నేపథ్యంలో పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రించాలన్నారు. ఒంటిమిట్ట లోని కోదండ రామాలయం, కళ్యాణ వేదిక, తదితర ప్రాంతాల్లో చేపట్టాల్సిన భద్రతా చర్యలపై స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రత పర్యవేక్షించేలా పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ వెంకటరాముడు, కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.రాజు, ఒంటిమిట్ట సి.ఐ పురుషోత్తం రాజు, ఎస్.ఐ మధుసూదన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# పి ఎస్ ఎఫ్ ఐ నూతన రాష్ట్రకమిటీ ఎన్నిక




కడప, చిన్న చౌక్, ఏప్రిల్ -16-(తరణం విలేఖరి)-భారత విప్లవ కమ్యూనిస్టుపార్టీ అనుబంధ విద్యార్థి సంఘం (ఆర్ సి పి ఐ) ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర నూతన కమిటీని విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమానికి జాతీయ కార్యదర్శి కామ్రేడ్ మయూరి, ఆర్ సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి సతీష్ ల ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులుగా ప్రతిభాభారతి, కార్యదర్శిగా సిపి నాగేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అబ్దుల్ ఆలం, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా శివ, కమిటీ మెంబర్లుగా రవి, సాయిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యలకోసం రాజీలేని పోరాటంచేస్తూ ముందుకు సాగుతామని, కేంద్ర ప్రభుత్వం (ఎన్ ఇ పి) నూతన జాతీయ విద్యావిధానం తీసుకొచ్చి విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా చేసిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపైన రాజులేని పోరాటాలు చేస్తామని తెలియజేశారు.

# ఎన్నికల ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తగా పని చేయాలి...

## భారత ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ విధులు నిర్వహించాలి.

## ఎన్నికల ప్రక్రియపై ఆర్వోలకు దిశానిర్దేశం.

## కలెక్టర్ హరి నారాయణన్

నెల్లూరు, ఏప్రిల్ 16(తరణం బ్యూరో )2024 సార్వత్రిక ఎన్నికలకు ఈనెల 18 నుంచి నామినేషన్లు ప్రారంభం కానున్న నేపథ్యం లో ఎన్నికల ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తగా పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులకు నామినేషన్ల స్వీకరణ, స్క్రూటిని, ఉపసంహరణ ఎన్నికల నిర్వహణ పై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..భారత ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని చెప్పారు. అన్ని ఆర్వో కార్యాలయాల్లో ఈనెల 18న ఫామ్-1 నోటిఫికేషన్ ను నోటీసు బోర్డులో ప్రచురించాలని చెప్పారు. అభ్యర్థుల సమర్పిస్తున్న నామినేషన్ పత్రాలు, అఫిడవిట్లు, ఇతర డాక్యుమెంట్లను నిశితంగా పరిశీలించాలని పేర్కొన్నారు. నామినేషన్ల స్క్రూటీని అనంతరం మాత్రమే నామినేషన్లు ఉపసంహరణకు అనుమతించాలని చెప్పారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఎన్నికల పోటీలో నిలిచిన అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని, గుర్తుల కేటాయింపు లో నిబంధనల ప్రకారం చేయాలన్నారు. కలెక్టర్ చెప్పారు. ఎటువంటి పొరపాట్లు లేకుండా నామినేషన్ల ప్రక్రియను చేపట్టాలని రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసే వరకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. వివిధ బృందాల నోడల్ అధికారులు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలని కలెక్టర్



ఈ సందర్భంగా సూచించారు. పోలింగ్ సిబ్బందికి రెండు విడతల ట్రైనింగ్ పూర్తయిందని, మూడో విడత శిక్షణ కూడా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది సంక్షేమం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. 85 శాతం పైగా పోలింగ్ జరిగే విధంగా ఓటర్ల లో అవగాహన కల్పించాలని దానిపై ఒక అరగంట దృష్టి పెట్టా లన్నారు.ఎపిక్ కార్డులు పూర్తి స్థాయిలో పంపిణీ జరగాలన్నారు. ఓటర్ స్లిప్ల పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ఈ సమావేశంలో నెల్లూరు, కోవూరు, నెల్లూరు రూరల్, ఆత్మకూరు, కావలి, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వికాస్, సేదు మాధవన్, మలోల, మధులత, శీనా నాయక్, విద్యాధరి, ఏఎస్పీ సౌజన్య, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# 22 వ వార్డు లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం.

## మునిసిపల్ ఛైర్పర్సన్ తో కలసి ఇంటింటికి వెళ్ళి ఓటర్లు ను కలుసుకున్న కౌన్సిలర్ ముబీనా సలీమ్.





మదనపల్లి ఏప్రిల్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం 22 వ వార్డు లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మరియు రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విజయం కోసం మునిసిపల్ ఛైర్పర్సన్ మనుజా రెడ్డి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి తో కలసి ఇంటింటికి వెళ్ళి ప్రజలను కలుసుకుంటు విస్తృతంగా ఎన్నికల ప్రచారం కొన సాగించారు వార్డు కౌన్సిలర్ ముబీనా సలీమ్. రెండవ రోజు మంగళవారం చలపతి రావు కాలనీ నుండి వార్డు లో ఓటర్లు ను కలుసు కొంటూ ఫ్యాన్ గుర్తు కు ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ సందర్బంగా ముబీనా సలీమ్ మాట్లాడుతూ గత ఐదేళ్ల జగనన్న పాలనలో ప్రతి పేద కుటుంబానికి జరిగిన ప్రయోజనాలను వివరిస్తూ కరపత్రాలు అందించి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరిస్తూ, రానున్న ఐదేళ్లు ప్రజలు సంతోషంగా ఉండాలంటే తిరిగి జగనన్నను గెలిపించు కోవాలని అభ్యర్థించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ సీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. కులమత రాజకీయాలకు అతీతంగా పేదల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే పార్టీ వైఎస్ఆర్సిపి అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేయడంతో పాటు విద్యకు అగ్ర తాంబూలం వేసిన పార్టీ వైకాపా అన్నారు. ఒ వైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ను ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత జగన్మోహన్ రెడ్డి దని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ మనుజా రెడ్డి మాట్లాడుతూ మదనపల్లి పట్టణాన్ని మెడికల్ హబ్ గా, విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడంలో ఎంపీ చేసిన కృషిని ప్రజలకు వివరించారు. కావున రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గా నిస్సార్ అహమ్మద్ ను ఎంపీ గా మిథున్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మదనపల్లి పట్టణం కు ఇరువైపులా కొన సాగుతున్న జాతీయ రహదారులు నిర్మాణం, మెడికల్ కళాశాల పనులు, బీటి కళాశాల ను యూనివర్సిటీ గా అభివృద్ధి చేయడం, కేంద్రియ విద్యాలయం తో పాటు మరిన్ని అభివృద్ధి పనులు చేయడానికి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు సిద్ధంగా వున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం లో నాయకులు భావజాన్, శ్రీనివాసులు, షకీర్, సూరి, శ్రీనివాసులు రెడ్డి, ఆరిఫ్, కిజరి, హామీమ్, మాలిక్, తో పాటు పెద్ద ఎత్తున మహిళలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వైసిపి పాలనకు చరమగీతం పాడాలి

## -టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్.

కడప, చిన్న చౌక్, ఏప్రిల్ -16-(తరణం విలేఖరి)-కడప పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల్లో వార్ వన్ సైడ్ అని విర్రవీగుతున్న వైసిపి అభ్యర్థులకు చరమగీతం పాడేటందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్ పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలోని వైయస్సార్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో తిరుమలేష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు వస్తున్న ప్రజాదరణచూసి ఓర్వలేక విచ్చలవిడిగా డబ్బు, మద్యం, గంజాయి సరఫరాచేస్తూ జిల్లాలోని యువతను ప్రలోభాలకు గురిచేస్తున్న వైసీపీ నాయకుల ఉచ్చులోపడకుండా యువత భవిష్యత్తు కాపాడుకోవాలన్నారు. సొంతపార్టీ ప్రజాప్రతినిధులు, వైసిపి నేతలు అధికారంచాటున అరాచకాలకు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని,కేడర్ కూడా అలాగే నడిచిందని ఇలాంటివారంతా ప్రచారానికివెళ్తే జనం ఓట్లువేయరనే భయం వైసిపి నేతల్లో నెలకొని ఉందని ప్రజలవద్దకువెల్లి ఓట్లడిగే ధైర్యంలేక మొన్నటివరకు ప్రభుత్వంలో విలీనమై ప్రభుత్వజీతం తీసుకుంటూ పనిచేసిన వాలంటీర్లను వాడుకునేందుకు రంగం సిద్ధంచేసుకుని జిల్లాలో దాదాపు 10,594 మంది వార్డు వాలంటీర్లను ప్రలోభాలకు గురిచేసి, రాజీనామాలు చేయించి, ఎన్నికల్లో ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికే కడప నగరంలో డిప్యూటీ సీఎం కార్పొరేటర్లు వాలంటీర్లను బెదిరించి మీకు జీతం ఇచ్చింది మేము మీరు ఎన్నికల్లో మాకే పనిచేయాలి, లేకుంటే మీకు ఉద్యోగాలు ఇవ్వము, మీకు భవిష్యత్తు లేకుండా చేస్తాము అని భయభ్రాంతులకు గురిచేయడాన్నిచూస్తే కడపలో వైసిపి ఓటమి స్పష్టంగా కనపడుతుందన్నారు. నిత్యం ప్రజల్లోఉంటూ ప్రజాదరణ పొందుతూ మహిళాశక్తిగా ఎదిగిన తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్పగారి మాధవిరెడ్డి ప్రజాసమస్యలపై అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఎన్నడూ లేనివిధంగా వైసిపి కోవర్టులు పేటియం బ్యాచ్ను తయారు చేసుకుని, కొంతమందికి టిడిపి నేతలనుకూడా లోబరుచుకొని, డబ్బు ఆశచూపి



అక్రమకేసులు పెట్టించి, వ్యక్తిగత దూషణలకు దిగుతూ మహిళ అనికూడా చూడకుండా డిప్యూటీ సీఎం తమ్ముడితోసహా వైసిపి అనుయాయులతో అసభ్య పదజాలంతో మాట్లాడించడం దేనికి సంకేతమని ఆయన వారిని ప్రశ్నించారు.సభ్యసమాజం వైసిపి నాయకులు యొక్క మాటలను, వ్యవహరిస్తున్న తీరునుచూసి తలదించుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.జరగనున్న ఎన్నికల్లో ప్రజాస్వామ్య బద్ధంగానే ఈ యొక్క పేటీఎం బ్యాచ్ కు, వైసిపి నేతలకు బుద్ధి చెప్పేందుకు విద్యార్థులు, యువత, ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని ప్రతి ఒక్కరూ ధైర్యంగా ముందడుగు వేయాలని వైసిపి ప్రభుత్వం చేసిన అవినీతి, అరాచకాలకు స్వస్తిచెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని రాష్ట్రానికి విజనరీ లీడర్ చంద్రబాబు ముఖ్యమంత్రి కాబోతున్నారని ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవికుమార్, మైనుద్దీన్, అక్షయ్ కుమార్ రెడ్డి, కొండయ్య, మహేష్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కూటమికి ఓటమి తప్పదు...

## అడుగడుగునా అభిమానమే.. రెండవ రోజు ప్రచారంలో వాసుపల్లికి జననీరాజనాలు



(విశాఖపట్నం.ఏప్రియల్16, తరణం ప్రతినిధి)విశాఖ ఎంపీగాబొత్స ఝాన్సీకి,దక్షిణ నియోజకవర్గం నుండి అఖండ మెజార్టీతో పాటు,ఎమ్మెల్యేగా 175 నియోజకవర్గాలలో మొదటి స్థానం తనదేనని వైసిపి అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు.కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం (కొండమ్మ) ఆధ్వర్యంలో మంగళవారం జీవీఎంసీ 30 వార్డులో రెండవ రోజు ప్రచారం జోరుగా సాగింది.తాడి వీధి ఏనుగుల వీధి,రజకవీది,వార్డ్ బాయ్ కాలనీ,శాలిపేట, కేజీహెచ్ డౌన్,అఫీషియల్ కాలనీ,జాలరి పేట ప్రాంతాలలో గడపగడపకు వెళ్లి వైసీపీకి ఓటు వేయాలని వాసుపల్లి గణేష్ కుమార్ అభ్యర్థించారు.అడుగడుగునా ప్రజల అభిమానం చూపించారు. సూపర్ బజార్ ఎదురుగా ఉన్న బడ్డీలో అభిమాని అందజేసిన టీ తాగుతూ వాసుపల్లి గణేష్ కుమార్, శ్రీ వాత్సవ్ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ముఖ్యమంత్రి జగనన్న సిద్ధం బస్సు యాత్ర జనాధారణ చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. ఇక తన నియోజకవర్గంలో జనసేన కూటమికి ఓటమి తప్పదన్నారు.30,వ వార్డు నుండి ఒక్క ఓటు తనకన్నా జనసేన పార్టీ నాయకుడు మెజార్టీ తీసుకువెళ్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. ఇక్కడి నాయకత్వంతో టిడిపిలోనే నాకు చుక్కలు చూపించారన్నారు.అలాంటి స్ట్రాంగ్ నెట్వర్క్ ఉ ండే నాయకత్వం మాకు ఉందన్నారు.మా నాయకులను వరుసలతో పిలుచుకునే స్థానిక ప్రజలు ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు.బొత్స ఝాన్సీని దక్షిణం నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీ ఇస్తామన్నారు.దక్షిణంలో వైసీపీ జెండా ఖచ్చితంగా ఎగురవేస్తామని స్పష్టం చేశారు. శ్రీ వాత్సవ్ మాట్లాడుతూ జనంలో ఉండి,ప్రజలతో నడిచే నాయకత్వం ఈ 30వ వార్డులో స్ట్రాంగ్ గా ఉందన్నారు.దక్షిణ నియోజకవర్గంలో వాసుపల్లి గణేష్ కుమార్ తో పాటు బొత్సా ఝాన్సీ కి బంపర్ మెజార్టీ వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ,ఈ కార్యక్రమంలో, వైసిపి వార్డ్ సీనియర్ నాయకులు దశమంతల మాణిక్యాలు,పెంటపల్లి సత్యనారాయణ,పులి రాజు, దశమంతల చిన్ని,ఆనంద్, దిలీప్,వెంకట అప్పారావు, శంకర్రావు,రవితేజ,రాము,సీత రామలక్ష్మి,మణి,మీన,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో కొత్తపల్లిలో వైసీపీ ఎన్నికల ప్రచారం.

## నిస్సార్ అహ్మద్, నరేష్ కుమార్ రెడ్డిలకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు.



మదనపల్లె ఏప్రిల్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మండలంలోని కొత్తపల్లి పంచాయతీలో వైసిపి ఎన్నికల ప్రచారం పండుగ వాతావరణంలో జరిగింది. సోమవారం రాత్రి కొత్తపల్లి వైసిపి కన్వీనర్ మహేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచారానికి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డిలు హాజరు కాగా స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పాలనలో జనరంజకమైన పాలనతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేశారని గుర్తుచేశారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రజలకు మంచి చేసిన ఏకైక నాయకుడు జగన్ అన్నారు. ఇంత గొప్ప పాలన అందించిన ముఖ్యమంత్రి రుణం తీర్చుకునే అవకాశం ప్రజలకు వచ్చిందన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం మహేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో మరోసారి వైఎస్ఆర్సిపి ప్రభంజనం సృష్టించబోతోందని, చంద్రబాబు బూటకపు హామీలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ లను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దండు కరుణాకర్ రెడ్డి,ఎంపీపీ వెలుగు రెడ్డెమ్మ చంద్ర,డాక్టర్ ఏ.వి.సుబ్బారెడ్డి,కొత్తపల్లి వైసీపీ నాయకులు మాజీ ఎంపిటిసి మల్లికార్జున, ఆవుల శ్రీరాములు, ఎం.నాగార్జున, ఇ.భాస్కర్, శ్రీను, ఆర్.బాబు, ఎం.మోహన్ బాబు, ఎం.శివ సందీప్, జి.రామకృష్ణ నాయుడు, ఈశ్వరమ్మ కాలనీ ఎంపీటీసీ బషీర్,కొత్తిండ్లు కన్వీనర్ హబీబ్, సర్పంచులు శరత్ రెడ్డి, ఇస్మాయిల్, బాబా జాన్, చరణ్, రమణలు పాల్గొన్నారు.

# జగన్ ఉంటే...రాష్ట్రంలో ఏ ఒక్కరికి ఉద్యోగాలు రావు

## యువత భవిష్యత్‌కు చంద్రబాబే గ్యారెంటీ. పరిశ్రమలు వస్తేనే...రాష్ట్రాభివృద్ధి నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా ఆశీర్వదించండి.. మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ





నెల్లూరు ఏప్రిల్ 16(తరణం బ్యూరో )జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో...రాష్ట్రంలోని ఏ ఒక్కరికి ఉద్యోగాలు రావని...ఒక్క నారా చంద్రబాబు నాయుడుతోనే యువత భవిష్యత్ గ్యారెంటీ అని...మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా... ఆయన నెల్లూరు నగరం 9వ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా నారాయణకి అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. డివిజన్‌లోని ఇంటింటికెళ్లి...2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకి తెలియజేశారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన టీడీపీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం మాజీ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ..ఈ రోజు పర్యటనలో జాఫర్ కెనాల్ పక్కన ఉన్న ఇళ్లను విజిట్ చేయడం జరిగిందన్నారు. ఈ డివిజన్ చాలా వరకు చిన్న చిన్న పనులు చేసుకుంటున్నారని. మరి కొందరు యువకులు బీటెక్, ఎంబీఏలు చేసి

ఉన్నారని..వారందరూ కూడా ఉద్యోగాలు కోసం ఎదురు చూస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలన జరిగితే...రాష్ట్రంలో ఒక్కరికి కూడా ఉద్యోగాలు రావని వైసీపీ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. ప్రధానంగా ఉద్యోగాలు రావాలంటే...అన్నీ రంగాలు డెవలప్ కావాలన్నారు. రియల్ ఎస్టేట్ బాగా జరగాలని, అదే విధంగా వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని బాగా చేయాలని...అదే విధంగా అధికంగా రాష్ట్రంలో పరిశ్రమలు రావాలని వస్తేనే...ఉద్యోగాలు వస్తాయన్నారు. ఏ డివిజన్ కెళ్లినా... మాకు డ్రైన్లు వద్దు...రోడ్లు వద్దు...ఇంకే వద్దు...మా పిల్లలకి ఉద్యోగాలు లేవని...మీరైనా వచ్చి మా వాళ్లకి ఉద్యోగాలు ఇప్పించాలని అడుగుతున్నారన్నారు. ఏ తల్లిదండ్రులైనా తమ పిల్లలకు ఉద్యోగాలు వచ్చి మంచి పొజిషన్‌లో ఉండాలని కోరుకుంటారన్నారు. ఇవన్నీ కావాలంటే...రాష్ట్రంలో డెవలప్‌మెంట్ ఉండాలన్నారు. దేశం కానీ...రాష్ట్రం కానీ బాగుపడాలంటే...వ్యాపారాస్తులందరూ ప్రశాంతమైన వాతావరణంలో వ్యాపారాలు చేసుకొని లాభాలు బాగా ఆర్జించాలన్నదే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచన అని తెలిపారు. అప్పుడు ఆటోమెటిక్ గా రాష్ట్ర ఖజానానికి ట్యాక్స్ రూపంలో ఆదాయం వస్తుందన్నారు. అలా వచ్చిన ఆదాయంతోనే డెవలప్ మెంట్, సంక్షేమం చేయగలుగుతామని చెప్పారు. అందు కోసమే...చంద్రబాబు ఇతర దేశాలకు వెళ్లి...పెద్ద పెద్ద కంపెనీల సీఈవోలతో ఒప్పందాలు కుదుర్చుకొని...ఆ కంపెనీలను మన రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ప్రయత్నించారని గుర్తు చేశారు. ఉదాహరణకి అనంతపురంలోని కియా కంపెనీయేనన్నారు. ఈ రోజు...ఆ పరిశ్రమ వల్ల...సుమారు 10వేల మంది బాగుపడ్డారన్నారు. ఇలా...రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం చేయాలన్న ఆలోచన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అసలు లేదని ఎద్దేవా చేశారు. మళ్లీ రాష్ట్రాన్ని గాడి పెట్టే సత్తా ఒక్క చంద్రబాబు నాయుడుకే ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పోటీ చేస్తున్నామని... ప్రజలందరూ మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ కి గుర్తుకి ఓటేసి...గెలిపించాలని అభ్యర్థించారు. కేంద్రం నుంచి వేమిరెడ్డి, రాష్ట్రం నుంచి నేను పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి...భారతదేశంలోనే నెల్లూరు నగరాన్ని నెం. 1 మోడల్ సిటీగా చేసి చూపిస్తామని నారాయణ ప్రజలకి హామీ ఇచ్చారు.

# ఒకటో వార్డులో జాతరలా సాగిన టిడిపి ప్రచారం.

## షాజహాన్ బాషా కు వినూత్న రీతిలో స్వాగతం పలికిన డ్యాన్స్ రెడ్డెప్ప.





మదనపల్లె ఏప్రిల్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : పట్టణంలోని ఒకటోవార్డులో సోమవారం రాత్రి టీడీపీ ఎన్నికల ప్రచారం జన జాతరలా సాగింది. 1వ వార్డు ప్రెసిడెంట్ డ్యాన్స్ రెడ్డెప్ప, వార్డు ఇంఛార్జి మల్లికార్జున నాయుడుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రచారంలో కూటమి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికీ తిరిగి సైకిల్ గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అయితే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరు కావడంతో వార్డు జనాలతో నిండిపోయింది. అమ్మచెరువుమిట్ట, రంగనాథ పెట్రోల్ బంక్ ఏరియాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళ హారతులు పట్టి, విజయ తిలకం దిద్దారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. కాగా సైకిల్ గుర్తుపై ఓట్లేసి షాజహాన్ బాషాను అత్యధిక మెజార్టీతో గెలిపించు కుంటామని ప్రజలు స్పష్టం చేశారు. కాగా వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం నిర్వహించడంతో జనాలు పెద్దసంఖ్యలో పాల్గొని తిలకించారు. ఇదిలా ఉండగా డాన్స్ రెడ్డెప్ప ఆధ్వర్యంలో కళాకారులు వివిధ వేషధారణలో వినూత్న స్వాగతం పలికారు. చివరగా డ్యాన్స్ రెడ్డెప్ప నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, టిడిపి పట్టణ

ఉపాధ్యక్షులు యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, మోడెం సిద్ధప్ప, రామిశెట్టి నీలకంఠ, గుత్తి కొండ త్యాగరాజు, బీదం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),హోటల్ శంకర,22వ వార్డు మెంబర్ నాగరాణి, శ్యామల,వైష్ణవి,గుత్తా సుధాకర్ నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, ప్రభాకర్, వేల్పుల వెంకటేష్, అంగడి శ్రీనివాసులు, సుధాకర్ నాయుడు, సుబ్బారెడ్డి, రమణ, అంగడి అంజి, రమేష్, నాగార్జున కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర బాలల హక్కుల ప్రజా ధ్వని ద్వారా బాలల పరిరక్షణనకు మ్యానిపిస్టో.

## అమలు చేయాలని రాజకీయ పార్టీ లకు అంద చేస్తాం. రాష్ట్ర అధ్యక్షురాలు జల్లా లలితమ్మ.



మదనపల్లె ఏప్రిల్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్రప్రదేశ్ బాలల ప్రజా ధ్వని ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణనకు కొరకు రాజకీయ పార్టీల అధి నేతలకు పిల్లల సమస్యలపై రూపొందించిన మ్యానిపెస్టోను అంద జేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల ప్రజా ధ్వని రాష్ట్ర అధ్యక్షురాలు జల్లా లలితమ్మ ప్రకటించారు. మంగళవారం స్థానిక మదనపల్లి పట్టణం పోర్డు సంస్థ కార్యాలయంలో బాలల పరిరక్షణనకు రూపొందించిన మేనిఫెస్టో ను సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ పార్టీ నాయకులకు అవగాహనా కల్పించడం కోసం రాష్ట్ర బాలల హక్కుల ప్రజా ధ్వని ద్వారా పిల్లల భవిష్యత్తు కోసం మ్యానిపెస్టో రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్ర జనాభా 5.3కోట్లు ఉంటే భారత దేశ జనాభా లో 25.2 శాతం 0-18సంవత్సరాల పిల్లలు వున్నారని వివరించారు. పాఠశాలల్లో పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పించ వలసిన బాధ్యత ఎన్నికైన ప్రభుత్వాలపై ఉందన్నారు. అన్ని ప్రభుత్వ హైస్కూల్ లో ఎన్సిసి ఏర్పాటు చేయాలని, పిల్లలకు జీవన నైపుణ్యాల పై అవగాహనా కల్పించాలని,1నుండి 12వ తరగతి వరకు పిల్లలందరికి ఉచితంగా బస్సు పాస్లు ఇవ్వాలని కోరారు. ఐసీడీఎస్ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలని, అంగన్వాడీ లలో పిల్లలకు అందించే ఆహారం లో నాణ్యత ను పెంచాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించాలని కోరారు. అదేవిదంగా డైనింగ్ హాల్స్ ను నిర్మించాలన్నారు. మిని అంగన్వాడీ కేంద్రాలలో ఆయా లను నియ మించాలని, ముఖ్యంగా రాష్ట్రం లో ఒకే టీచర్ వుండే 9 వేల పాఠశాలల్లో విద్యార్థుల శాతం పెంచి తగినంత మంది ఉపాధ్యాయులను నియమిచాలని డిమాండ్ చేశారు. ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టాన్ని 3 నుండి 18సంవత్సరాల వరకు వర్తించే విధంగా చట్టాన్ని సవరించాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్ లో 20శాతం నిధులు పాఠశాల విద్య కు కేటాయించా లన్నారు. ఇందులో భాగంగా పది జిల్లాల్లో అన్ని ప్రధాన రాజకీయ పార్టీ నాయకులను కలిసి బాలల పనిరక్షణ మేనిఫెస్టోను అందజేసి అధికారంలో ఉన్న పార్టీలు అమలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలని కోరడం జరుగుతుందని చెప్పారు.

17.04_Thur-Tharanam 1-8.qxd 4/16/2024 7:43 PM Page 5



# మహా పాదయాత్రకు ఘన స్వాగతం పలికిన..కొత్తగూడెం సగర సంఘం

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 (తరణం ప్రతినిధి): భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవానికి భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు తెలంగాణ సగర సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్రకు 9వ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సగర సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మంగళ హారతులతో మహిళలు బ్రహ్మరథం పట్టారు.జిల్లా అధ్యక్షులు కొడిపాక మల్లేశం సగర ఆధ్వర్యంలో వందలాది మంది సగరులు పాదయాత్రకు ఘన స్వాగతం పలికి కొత్తగూడెం పట్టణంలో పాదయాత్రను కొనసాగించారు.జైశ్రీరామ్..జై భగీరథ..జై సగర, సగరుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో మార్మోగించారు.ఈ సందర్భంగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు

ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ..శ్రీరాముని వారసులుగా తాము భద్రాచలంలో జరగనున్న కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను ప్రతి ఏటా సమర్పించే ఆనవాయితీని ఈ సంవత్సరం ప్రారంభిస్తున్నామ ని తెలిపారు. ప్రారంభ సంవత్సరం కావడంతో భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు పాదయాత్రను కొనసాగిస్తున్నామని తెలిపారు.భవిష్యత్తులో ఇక ప్రతి ఏటా సగరులం భద్రాచలం కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను, తలంబ్రాలను, వడిబియ్యం అందజేయ నున్నామని తెలిపారు. 17వ తేదీన జరగనున్న కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో సగరులు సీతా రామచంద్రస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణ మహోత్సవాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బుధవారం భద్రాచలంలో జరగనున్న కళ్యాణ మహోత్సవానికి రాష్ట్రవ్యాప్తంగా సగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్షపతి సగర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ సగర, సగర సంఘం సీనియర్ నాయకులు కృష్ణ సగర, గుంటి మల్లేష్



సగర, రమణయ్య సగర, కనుగుల లక్ష్మీనారాయణ సగర, స్వరూప సగర, రాధిక సగర, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యులు



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 (తరణం ప్రతినిధి):చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలో భాగంగా హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్, డాక్టర్.జి.రంజిత్ రెడ్డి సోదరి ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. మంగళవారం చందనగర్ డివిజన్ పరిధిలోని పిఏ నగర్ లో డివిజన్ నాయకులు, అధ్యక్షులు, యువకులు, మహిళలతో కలిసి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలపాలని ప్రజలను కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సీఎం ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృదే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉ ందని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, మాజీ కౌన్సిలర్ సునీత ప్రభాకర్ రెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం సంక్షంలో కాంగ్రెస్లో చేరిన మాజీ కేంద్రమంత్రి

### ఎస్ వేణుగోపాల చారి

నిర్మల్ ఏప్రిల్ 16(తరణం బ్యూరో)రాజకీయ అనుభవశాలి మాజీ రాష్ట్ర కేంద్ర మంత్రివర్యులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను శాసించిన నిర్మల్ నివాసి సముద్రాల వేణుగోపాల చారి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు మంగళవారం సీఎం నివాసంలో మాజి మంత్రి ప్రస్తుత ఎం ఎల్ సి టి జీవన్ రెడ్డి ఖానాపూర్ శాసనసభ్యులు  బొజ్జ పటేల్ తో పాటు పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అదిలాబాద్ ఎంపీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలను సీఎం పార్టీలో చేర్చుకొని గెలుపు సునాయసంగా జరిగేలా పాచికలు  జరిపాడం లో సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఖానాపూర్ ఎమ్మెల్యే ప్రయత్నాలు సఫలీకృతం అయ్యాయని తెలిపేందుకు ఇదే ఉదాహరణ ఇప్పటికీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గల బిజెపి బి ఆర్ ఎస్ ఇతర పార్టీ నాయకులంతా చేరిపోవడం నిదర్శనంగా చెప్పుకోవచ్చు



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఈ ప్రభావం ఎలా చూపనుందో వేచి చూడాల్సిందే

# రాబోయే ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులను గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చిన రాష్ట్ర అధ్యక్షులు..బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 (తరణం ప్రతినిధి):రాబోయే ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులను గెలిపించు కోవాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ ఎన్నికల సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాలు తమ రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాలని అందుకు తగిన విధంగా మన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులను మనం ఓటు వేసి గెలిపించుకోవాలని తద్వారానే మనకు రాజకీయ అధికారం దక్కుతుందని అన్నారు. ఈ రాజ్యాధికారం వల్ల మన భావి తరాల భవిష్యత్తు, మనకు అందాల్సిన పథకాలు అన్ని సకాలంలో అందుతాయని బడుగు బలహీన వర్గాల వారంతా అభివృద్ధి చెందుతారని అన్నారు. కావున ఓటర్ మహాశయులారా ఖచ్చితంగా మీ ఓటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులకే వేసి గెలిపించ గలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ము మున్సిపాలిటీది..సోకు ప్రజాప్రతినిధులది

పఠాన్ చేరు, ఏప్రిల్ 16 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోబొల్లారం మున్సిపాలిటీ నిధులు వెచ్చించి మున్సిపాలిటీ నీటి సరఫరా చేస్తుంటే తామే ఉదారంగా నీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు కొంతమంది ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం చేసుకోవడం వారి దిగజారుడు తనానికి నిదర్శనం అని కౌన్సిలర్లు చంద్రయ్య, గోపాలమ్మలు విమర్శించారు. మంగళవారం ఉదయం నీటి సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంకర్లను ఆపి ప్రశ్నించగా అసలు విషయం బయటపడింది. నీటి సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంకర్ల పై బొల్లారం మున్సిపల్ శాఖ పేరు లేకపోవడం గమనార్హం. అలాగే కొంతమంది ప్రైవేటు వ్యక్తులు నీటి సరఫరా గురించి సంప్రదింపులు చేసి ఉండడం పట్ల కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. మున్సిపల్ నిధులు వెచ్చించి నీటిసరఫరా చేయడం ద్వారా నీటి ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సౌకర్యం కల్పించడం నిజంగా అభినందనీయం అని వారు పేర్కొన్నారు. కానీ సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అనే చందంగా మున్సిపల్ నిధులు వెచ్చించి నీటిసరఫరా చేస్తుంటే కొంతమంది ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు తామే సొంత నిధులతో నీటి సరఫరా చేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం ఎంతవరకూ సమంజసం అని కౌన్సిలర్లు ప్రశ్నించారు. అంతేకాకుండా నీటి సరఫరా చేస్తున్న వ్యక్తులు కొందరు ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవడంపై అధికారులు దృష్టి సారించాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రచారం చేసుకోవడం కోసం టిఆర్ఎస్



నాయకులు ఇలాంటి ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఇలాంటి ప్రచారానికి మున్సిపల్ అధికారులు అడ్డుకట్ట వేసి ట్యాంకర్ల పై బొల్లారం మున్సిపాలిటీ పేరు వేయాలని వారు మున్సిపల్ అధికారులకు సూచించారు. తక్షణమే మున్సిపల్ కమిషనర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పార్లమెంట్ విధులు పకడ్బందీగా నిర్వహించాలి

### మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్



నిర్మల్ ఏప్రిల్ 16(తరణం బ్యూరో) పార్లమెంట్ ఎన్నికల విధులను పగడ్బందీగా నిర్వహించాలని శ్రీనివాస్ అన్నారు నిర్మల్ జిల్లా లోమంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీం(ఎఫ్.ఎస్.టీ), వీడియో వివింగ్ టీం ( వీవీటి), స్టాటిక్స్ సర్వేలయిన్స్ టీం (ఎస్.ఎస్.టీ) లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రచార కార్యక్రమాల్లో ఓటర్లను ప్రలోభపెట్టే వాగ్దనాలు ఎన్నికల సంఘం చట్టాలకు విరుద్ధమని, వాటిని నియంత్రించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులెవరు పార్టీలకు అనుకూలంగా కార్యక్రమాలలో పాల్గొన్న రాదని, సామాజిక మాధ్యమాల్లో పార్టీల అనుకూల, వ్యతిరేఖ పోస్టులు పెట్టరాదని అన్నారు. ఎన్నికలకు 48 గంటల ముందు నుంచి ఎటువంటి ప్రచార కార్యక్రమాలకు అనుమతి లేదని అన్నారు. పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరంలో పార్టీల ప్రచారం నిషేధమని తెలిపారు. రాత్రి 10 గంటలు దాటితే ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. సరైన పత్రాలు లేకుండా 50 వేలకు మించి నగదు తీసుకెళ్లరాదని తెలిపారు. అనంతరం సీ విజిల్ యాప్ పై, ఎన్నికల సంఘం టోల్ ఫ్రీ నంబర్ 1950 పై  అధికారులకు ఈడీఎం నదీమ్ అవగాహనా కల్పించారు. సీ విజిల్ లో వచ్చిన ఫిర్యాదులపై ఖచ్చితంగా వంద నిమిషాల్లోపు పరిష్కరించేలా ఉండాలని అన్నారు. సీ విజిల్ యాప్ అంశాలపై క్లుప్తంగా వివరించారు. ఈ ఎస్ఎంఎస్ యాప్ గురించి అధికారులకు అవగాహనా కలిపించారు. వాహనాల తనిఖీల సమయంలో పట్టుబడ్డ  నగదు, ఇతర వస్తువులకు సంబందించిన వివరాల నమోదు ప్రక్రియను వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీ ఎల్ ఎం టీ లు శ్రీనివాస్, ఎఫ్.ఎస్.టీ లు, వివిటీ లు  స్టాటిక్స్ ఎస్.ఎస్.టీ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యమంలోనూ ముందుండి నడిపించింది పాటే

### పాట మానవ చైతన్య ప్రవాహిని..సుద్దాల అశోక్ తేజ

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 26 (తరణం ప్రతినిధి):హెచ్ సి యు ప్రతి ఉద్యమంలోనూ పాట మనిషిని ముందుండి నడిపించిందని ప్రముఖ సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ పేర్కొన్నారు. మానవ చరిత్రలో ఆదిమ కావ్యం పాటేనని, అది శ్రమనుంచే పుట్టిందని ఉత్పత్తి ప్రక్రియలోనూ కాయకష్టం లోనూ పనితో పాటే పాట వర్ధిల్లిందని ఆయన వివరించారు.యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మాళవీయ  మిషన్ ఉపాధ్యాయ శిక్షణా కేంద్రం, కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాదు, కళాశాల విద్యాశాఖ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లోని డిగ్రీ కళాశాలల తెలుగు అధ్యాపకులకు కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం (సామర్ధ్యాల నిర్మాణ కార్యక్రమం) మంగళవారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుద్దాల అశోక్ తేజ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం యుజిసి., మాళవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో పది రోజుల పాటు జరుగుతుంది. ఈ కార్యక్రమం యుజిసి., మాళవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ సంచాలకులు ఆచార్య పి ప్రకాష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆచార్య పి.ప్రకాష్ బాబు మాట్లాడుతూ..కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని మాళవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ ఉన్నత ప్రమాణాలతో విద్యా శాఖలోని అధ్యాపకులకు సహాయా చార్యులకు, ఆచార్యులకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఉన్నత విద్యా ప్రమాణాలను పెంపొందించడంలోనూ, పరిశోధన పద్ధతులను, ప్రమాణాలను రూపకల్పన చేయడంలోనూ కీలకమైన పాత్ర పోషిస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ..మానవ మహాప్రస్థానంలో పాట అత్యంత కీలకమైనదని, మానవ నాగరికత ప్రతి మలుపులోనూ మానవ ప్రస్థానాన్ని ముందుకు నడిపించిన ప్రతి ఉద్యమం లోనూ పాట మనిషిని ముందుండి నడిపించిందని పేర్కొన్నారు. మానవ చరిత్రలో ఆదిమ కావ్యం పాటేనని, అది శ్రమనుంచే పుట్టిందని ఉత్పత్తి ప్రక్రియలోనూ కాయకష్టం లోనూ పనితో పాటే పాట వర్ధిల్లిందని వివరించారు. కానీ కారణాంతరాల వల్ల పాటకు ద్వితీయ స్థానాన్ని సాహిత్య చరిత్ర ఇచ్చిందని ఇది బాధాకరమైన విషయమని తెలియజేశారు. మనిషి ప్రతి భావోద్వేగానికి పాట వేదికైందని, మనిషి కష్ట సుఖాల్లో మానవుడికి తోడుగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాట పరిణామ క్రమాన్ని నదితో పోలుస్తూ బొట్లు బొట్లుగా  ప్రవాహంతో ప్రయాణమైన పాట ఈరోజు ప్రతి మానవుడి జీవితంలో భాగమైనటువంటి విషయాన్ని వివరించారు. అన్నమయ్య, త్యాగరాజు, రామదాసు, సుద్దాల



హనుమంతు అందెశ్రీ, గద్దర్ వంటి భక్తి ప్రజావాగ్గేయ కారులను ఈ సందర్భంగా మనం స్మరించుకోవాలి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మానవీయ విభాగాల డీన్ ఆచార్య వీ కృష్ణ మాట్లాడుతూ..నూతన విద్యా విధానం 2020 ఉన్నత విద్యా వ్యవస్థలో అనేకమైన కీలక మార్పులను తీసుకొచ్చిందని వాటిపైన ఇంకా విస్తృతమైన చర్చ జరగాలని విద్యా వ్యవస్థలోని మార్పులే సామాజిక మార్పులకు దారితీస్తాయని కాబట్టి విద్యా విధానం రూపకల్పనలో మేధావి వర్గమైన అధ్యాపకులు కీలక పాత్ర పోషించాలని, అందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు చక్కగా ఉపయోగపడతాయని తెలిపారు. తెలుగు విభాగాధిపతి ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని యుజిసి., మాళవీయ మిషన్ ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం(ఎమ్ ఎమ్ టిటిసి) ఆంధ్ర ప్రదేశ్ లోని డిగ్రీ కళాశాల అధ్యాపకులకు చాలా అంశాలలో శిక్షణ కార్యక్రమాలను విజయ వంతంగా పూర్తి చేసిందని తెలుగు సబ్జెక్టు సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం తెలుగు శాఖకు గర్వకారణం అని తెలుగు భాషా సాహిత్యాలలో లబ్ద ప్రతిష్టులైన, విశేష కృషిచేసిన ఎందరో సాహితీ భాషా వేత్తలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ పి విజయ కుమార్ మాట్లాడుతూ..తెలుగు భాష ఆధునిక కాలానుగుణంగా ఎదగాల్సిన అవసరం ఎంతో ఉందని అందుకు కావాల్సిన పరిశోధన సాంకేతికత వంటి అంశాలపై అధ్యాపకులు నైపుణ్యాలను పెంపొందించు కోవాలని, పరిశోధనా ప్రాజెక్టులను చేపట్టి భాషా సాహిత్యాలలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలని అందుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు చక్కగా ఉ పయోగపడతాయని వాటిని అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ లో వివిధ కళాశాల నుంచి వచ్చిన అధ్యాపకులు, విశ్వవిద్యాలయ తెలుగు విభాగం ఆచార్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శీర్షిక:-

లోకకళ్యాణ విభుడవు
మనిషిగా మా మధ్యనే సంచరిస్తూ ధర్మపాలన
అందిస్తూ తండ్రి మాటను జవదాటని
ఓ శ్రీరామా ఓ రామ..!
పదునాలుగేండ్ల అరణ్యవాసంతో పితృ
వాక్య పరిపాలకుడిగా పేరుందిన
ఓ దశరథ రామా
ఓ శ్రీరామ..!
మానవ విలువలను తెలియజేస్తూ ఏకపత్నీవ్రతుడుగా నిలిచి..
. ఆలుమగల ఆప్యాయతానురాగాలకు చిహ్నంగా
నిలిచిన జానకి రామా ఓ శ్రీరామ..!
ప్రజాభీష్టం మేరకు ప్రజాపాలన చేసి
లోకాభిరాముడిగా కొనియాడబడిన లోకోత్తమ
రామా ఓ శ్రీ రామ..!
పట్టాభిరామునికి జయవందనం
జానకి రామునికి ప్రియ వందనం
శ్రీరామచంద్రుడి కృపాకటాక్షాలు మన అందరిపై
ఉండాలని కోరుకుంటూ
అందరికి శ్రీరామనవమి శుభాకాంక్షలు.
శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి ).
చరవాణి 9347042218



## త్రోవ గుంట ఒకటవ డివిజన్ లో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు



ఒంగోలు ఏప్రిల్ 16 (తరణం బ్యూరో) ఒంగోలు నగరంలోని 1వ డివిజన్ (త్రోవగుంట) నందు ఎస్సీ కాలిని కీ చెందిన వైసీపీ నాయకులు జొన్నడ సామేలు, రాయపాటి చంద్ర,బొచ్చు పేతురు, గడ తోటి గోపి ,తల తోటి అజయ్ ,జేమ్స్ , గరికి మొక్కలరాములు, అనీలు, కోట పూరి చిరంజీవి, రాయపాటి సామ్యేలు టీడీపీ రాష్ట్ర
ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు గారి ఆధ్వర్యంలో టీడీపీ లోకి చేరడం జరిగినది,వారితో పాటు వారి అనుచరులు మరియు కుటుంబ సభ్యులు సుమారుగా 100 మంది వైసీపీ ని వీడి టీడీపీ లోకి రావడం జరిగినది.ఈ కార్యక్రమం లో నగర మరియు డివిజన్ పార్టీ నాయకులు పాల్గొన్నడం జరిగినది.

## యుపిఎస్సి సివిల్స్ ఫలితాల్లో తెలంగాణ యువతికి మూడవ ర్యాంక్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 16 (తరణం ప్రతినిధి):యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్- 2023 ఫలితాల్లో తెలంగాణకు చెందిన విద్యార్థిని సత్తా చాటింది. మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన దోనూరు అనన్య రెడ్డి ఫస్ట్ అటెంప్ట్ లోనే మూడో ర్యాంక్ సాధించారు. ఆంత్రోపాలజీకి మాత్రమే కోచింగ్ తీసుకున్నానని, రోజుకు 12-14 గంటలు చదివేదానినని ఆమె తెలిపారు.సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో చిన్నతనంలోనే సివిల్స్ చదవాలని నిర్ణయించుకున్నట్లు ఆమె చెప్పారు.

## బాసర త్రిబుల్ ఐటీ ఆత్మహత్యల కారణాలేంటి జిల్లా కలెక్టర్

### ఆశిష్ సంగవాన్



నిర్మల్ ఏప్రిల్ 16(తరణం బ్యూరో)విద్యార్థి ఆత్మహత్య ఘటనకు సంబంధించి పూర్తి నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.
మంగళవారం బాసర ఐఐఐటి లో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆయన అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి ఆత్మహత్య బాధాకరమని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో జరిగిన ఘటనలు, తీసుకున్న చర్యలపై నివేదికలు అందజేయాలని అన్నారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి, 60-65 మంది విద్యార్థుల బృందాలకు ఒక ఫ్యాకల్టీని కేటాయించాలని, క్రమం తప్పకుండా విద్యార్థులను కలుసుకునే అవకాశం
ఉంటుందన్నారు. కౌన్సెలింగ్ విభాగాన్ని బలోపేతం చేయాలని, కౌన్సెలింగ్ సెషన్‌లను నిర్వహించాలని సూచించారు. సహ పాఠ్య కార్యకలాపాలలో విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. హాస్టల్ కారిడార్లలో సీసీ టీవీలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించేలా క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల వంటి కార్యకలాపాలను నిర్వహించాలన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతనివ్వాలని ఆదేశించారు. హాస్టల్ గదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో భైంసా ఎఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఐఐఐటి వివిధ విభాగాల అధికారులు మహేష్, చంద్రశేఖర్, పావని, వినోద్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు పై అవగాహన ర్యాలీ..

### ఎంపీడీవో సుధాకర్
### డిప్యూటీ తాసిల్దార్ అనురాధ



నెల్లూరు ఏప్రిల్ 16(తరణం బ్యూరో )ఓటు దేశ అభివృద్ధికి తొలి మెట్టు అని మన ఓటు మన బాధ్యత అని యం పి డి ఓ సుధాకర్ చెప్పారు.మండల కేంద్రమైనా సైదాపురం లోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నుండి రాపూరు రోడ్డు కూడాలి వరకు మండల అధికారులు ర్యాలీ నిర్వహించి ఓటు పై అవగాహన కల్పించారు.సైదాపురంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలనుండి రాపూరు రోడ్డు కూడాలి వరకు మండల అధికారులు సోమవారం సాయంత్రం ర్యాలీ నిర్వహించి ఓటు పైఅవగాహనకల్పించారు .అనంతరం కూడలి వద్ద మానవహారం చేపట్టి ఓటు విలువ పై ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భగా యం పి డి ఓ సుధాకర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ఇక ఆయుధం ఇచ్చిందని ఆ యుధం మే ఓటు అని ఆ ఓటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మీ ఓటు అమ్మకానికి పెట్టకుండా నిజాయితీగా ఓటు వెయ్యాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అనురాధ,మండల పరిషత్ ఏ ఓ పురుషోత్తం శివకుమార్,యం ఈ ఓలుదయాకర్,సుప్రియ
కార్యదర్సులు,ఇంద్రాణి,వంశీకుమార్,హాజరత్తయ్య,హైమావతి,అమరావతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ మైండ్ పాఠశాలలో ముందస్తు శ్రీరామనవమి వేడుకలు



రాజంపేట .ఏప్రిల్. 16 (తరణం ప్రతినిధి)రాజంపేట పట్టణంలోని ఫ్యూచర్ మైండ్స్ పాఠశాలలో ముందస్తు శ్రీరామ నవమి వేడుకలు కరెస్పండెంట్ నంద కిషోర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వడపప్పు, పానకం అందించి విద్యార్థులకు పండుగ విశిష్ఠత గురించి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూచైత్ర నవమి, చైత్ర మాసంలోని శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారము నాడు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12 గంటల వేళలో త్రేతాయుగంలో జన్మించాడు అన్నారు. ఆ మహనీయుని జన్మ దినమును ప్రజలు పండుగగా జరుపుకుంటారన్నారు. పదునాలుగు సంవత్సరములు అరణ్యవాసము, రావణ సంహారము తరువాత శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు అన్నారు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమి నాడే జరిగినదని, ప్రజల విశ్వాసము. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగిందన్నారు. ఈ చైత్ర శుద్ధ నవమి నాడు ఆంధ్ర ప్రదేశ్ లో గల ఒంటిమిట్ట నందు సీతారామ కళ్యాణ ఉత్సవాన్ని వైభవోపేతంగా ప్రభుత్వ లాంచనాలతో టీ టీ డీ ఆధ్వర్యంలో జరుపుతారనీ తెలిపారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ రామాంజులు,
ఉపాధ్యాయులు ఖాలేషా, శివ శంకర్, భాగ్య, స్వాతి, ఉమా మహేశ్వరి తో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అప్పట్లో కోడి కత్తి డ్రామా లాంటిదే ఇప్పటి గులక రాయి దాడి!

### - టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి
### చెన్నంశెట్టి మురళీ కృష్ణ



కడప ఏప్రిల్ 16 ( తరణం బ్యూరో) వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల్లో వున్న వ్యతిరేకత జగన్ కు ఎన్నికల పర్యటనల్లో బాగా అర్థమైందని, దాన్ని సానుభూతిగా మార్చే ప్రయత్నాల్లో భాగంగానే కొత్తగా గులక రాయి దాడికి జగన్ తెర లేపారని, ఈ నిజం ప్రజలందరికి తెలుసని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి చెన్నంశెట్టి మురళీ కృష్ణ ఎద్దేవ చేశారు. మంగళవారం కడప నగరంలో తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. గత ఎన్నికల సందర్భంగా ప్రజల్లో సానుభూతి పొందడానికి జగన్ ఎయిర్ పోర్ట్ లో కోడి కత్తి డ్రామా ఆడారని అది వర్క్ అవుట్ కాకపోవడంతో బాబాయి వివేకానందరెడ్డిని హత్య చేయించి, దాన్ని టీడీపీ పైకి నెట్టి ఆ ఎన్నికల్లో లబ్ధి పొందారని అన్నారు. ఇప్పుడు కూడా అలాంటిదే మరొకటి చేయించినా చేయిస్తాడని చెన్నంశెట్టి మురళీ కృష్ణా ఆరోపించారు.. జగన్ ను గద్దె దింపాలని ప్రజలు ఇప్పటికే డిసైడ్ అయినందునా జగన్ తపస్సు చేసినా మళ్ళీ జీవితంలో ముఖ్యమంత్రి కాలేదని అన్నారు.

## విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు కోకింగ్ కోల్ వెంటనే పునరుద్ధరించాలి

### ఏఐబీఫ్ రాష్ట్ర సమన్వయ కర్తధర్మాల వ్యాసశర్మ



కడప ఏప్రిల్ 16 (తరణం విలేకరి)విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కు కొకింగ్ కోల్ రవాణ చేసే విషయంలో గంగవరం పోర్ట్ ఆకస్మికంగా ఫోర్స్ మేజ్యూర్ నోటీస్ జారీ చేసింది.దీని వల్ల స్టీల్ ప్లాంట్ కి జరిగే నష్టానికి తమకు సంబంధం లేదని చెప్పడం అంటే పూర్తిగా ఆదానీ కంపెనీ కి కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ని అప్ప చెప్పే భాగం లో కుట్ర తప్ప వేరే ఏమి కాదు.విపత్కర పరిస్థితుల్లో ఇచ్చే ఫోర్స్ మేజర్ నోటీస్ ఇప్పుడు ఇవ్వడం వైజాగ్ స్టీల్ ప్లాంట్ ని కార్మికుల్ని నట్టేట ముంచడం తప్ప వేరే ఏమి కాదు.ప్రస్తుతం ఎన్నికల సమయం అని రాజకీయ నాయకులు వెంటనే స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపక పోతే కార్మికులు, కార్మిక కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంది.స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం ఆగిపోయింది అన్న బీజేపీ నాయకులు, ఎంపీ, శాసన సభ్యులుగా పోటీచేస్తున్న బీజేపీ అభ్యర్థులు తక్షణమే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునే వరకు పాటుపడాలి.

17.04_Thur-Tharanam 1-8.qxd 4/16/2024 7:43 PM Page 7



# దాడి బస్మాసురుడు,సభ్యత,సంస్కారం మరిచి ఆరోపణలు..

### దాడి పై విల్లు వెక్కి పెట్టిన ఎంపి డా. బీ.వి.సత్యవతమ్మ



(అనకాపల్లి.ఏప్రియల్16, తరణం ప్రతినిధి)రాజకీయా అనుభవం,వయస్సు మరచి పోయి సభ్యత సంస్కారం పక్కనపెట్టి నిన్న ఒక వేదిక పై మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోపోతే,అవి మరోసారి పునరావృతం ఐతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సివస్తుందని మాజీ ఎమ్మెల్యే,మంత్రి దాడి వీర భద్రరావు పై అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు భీశెట్టి వెంకట సత్యవతి తన పదునైన మాటలుతో దాడి చేసారు,రాజ్యసభ సభ్యులు, వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి,ఎంపి డాక్టర్ సత్యవతమ్మ లపై టిడిపి నాయకులు,మాజీ మంత్రి దాడి వీరభద్రరావు చేసిన వ్యాఖ్యల ను ఖండిస్తూ ఎంపి కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఆమె ఏర్పాటు చేశారు,ఈ సందర్భంగా సత్యవతమ్మ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ కన్వెన్షన్ హాల్ నిర్మాణం పేరుతో అక్కడ స్థలాలను కొట్టేయడానికి ఎంపి ప్రయత్నం అని వక్ర భాష్యంతో మీరు పలికిన పలుకులు సరి కాదని మరోసారి ఇలాంటి మాటలు మాట్లాడితే వైసిపి నాయకులు చూస్తువూరుకోరని మీకు సరైన సమాధానం చెప్పడానికి సిద్ధమని దాడి వీరభద్రరావు చేసిన వ్యాఖ్యలను ఖండించారు..ఎంపి పెద్దలు సుబ్బారెడ్డి ద్వారా స్వప్రయోజనాలు పొంది ఆయనను విమర్శించడం,ఎంపి ఏమి చేసిందో తెలిసి కూడా తెలియనట్టు నేడు ప్రశ్నించడం సమంజసమేనా అని ప్రశ్నించారు.నేను చేసిన ప్రతి పని కళ్ళముందే కనబడుతుంటే చూడలేని అంధుల మీరు అన్నారు,మీ వ్యక్తిగత స్వలాభం కోసం జరిగే అభివృద్ధిని ఆటంక పరచి మెడికల్ కళాశాల మరో చోటు కి తరలిపోవడానికి మీరు కాదా కారణం..మీ అంతరాత్మ ను అడగండి అన్నారు.శరవేగంగా జరుగుతున్న బొజ్జన్న కొండ అభివృద్ధి పనులు,కేంద్రీయ విద్యాలయం, భూమి పూజ చేసుకున్న జిల్లా గ్రంథాలయం,కశింకోట లో రోడ్లు,పలు అభివృద్ధి కార్యక్రమాలు,ఇవేమీ మీకు కనిపించలేదా మీరు అంధుల అన్నారు,2022 మార్కెట్ యార్డ్ లో రైతుల హాలు నిర్మాణానికి వారు చూపిన స్థలం సరియైనది కాదు అని ఆ ప్రస్తావన అప్పుడే విరమించుకున్నాం.ఆ విషయాన్ని వ్యంగ్యంగా గతంలోనూ,నిన్న కూడా మాట్లాడడం ఎంతవరకు సమంజసం ఆధారాలు వున్నాయ అన్నారు.చర్చకు నేను సిద్ధం మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు.నిబద్ధత నిజాయతీ తో పార్లమెంట్ సభ్యురాలిగా పనిచేసా అలాంటి నన్ను నా పని తీరును వక్రీకరించి మాట్లాడితే సమాధానం చెప్ప వలసి వస్తుందని,ఊసరవెల్లి రాజకీయం మానాలని దాడి పై దాడి చేసారు ఎంపి సత్యవతమ్మ.

# అసెంబ్లీ కి పోటీ చేస్తున్న ఆశీర్వదించండి.

### బీసీ హక్కుల పోరాట సమితి నాయకుడు బోడెం రాజశేఖర్.




మదనపల్లి ఏప్రిల్ 16, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అసెంబ్లీ కి పోటీ చేస్తున్న ఆశీర్వదించండని బీసీ హక్కుల పోరాట సమితి నాయకుడు బోడెం రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో బోడెం రాజ శేఖర్ మాట్లాడుతూ బీసీలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న తనకు ప్రజలు, రాజకీయ పార్టీలు సహకారం అందించాలని కోరారు. మదనపల్లెలో తనకు మద్దతు పలికిన రాజకీయ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హక్కుల పోరాట సమితి సహకరిస్తుందని ప్రకటించారు. సొంత నిధులతో తాను బీసీలలో రాజకీయ చైతన్యం తీసుకురావడానికి అహర్నిశలూ కృషి చేస్తున్నానని గుర్తు చేశారు. అయితే బీసీ హక్కుల పోరాట సమితి పేరు చెప్పుకుని పలు రాజకీయ పార్టీల వద్ద డబ్బులు ఆశించి సంఘాన్ని కొందరు తప్పుదారి పట్టిస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని వారిలో లక్ష్మన్న అనే వ్యక్తిపై వచ్చిన ఆరోపణలు నిజమని తేలడంతో తనని సంఘం నుండీ తొలగిస్తున్నట్టు ప్రకటించారు. బీసీ హక్కుల పోరాట సమితి ఏ రాజకీయ పార్టీకీ కొమ్ము కాయదని ఈనెల 19న నిర్వహించే ఆత్మీయ సమావేశంలో తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగినేని గోవిందు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామలింగం, రాష్ట్ర సహాయ కార్యదర్శి చిన రెడ్డెప్ప, అన్నమయ్య జిల్లా కార్యదర్శి చెన్నెం వెంకటరమణ, ఖరామత్ భాష, అమానుల్ల. నాగేంద్ర ప్రసాద్, బుర్ర శంకర లు పాల్గొన్నారు.

# నేడు ధ్వజారోహణం

### -ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు ఏకశిలానగరం ముస్తాబు

### - ఏప్రిల్ 22న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం



ఒంటిమిట్ట ఏప్రిల్ 16 తరణం విలేఖరి వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి ఆలయంలో ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలకు వార్షిక శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు ఏకశిలానగరం ముస్తాబైంది. ఆలయాల్లో ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్లు, రంగవల్లులు తీర్చిదిద్ది వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా విద్యుత్ దీపాలంకరణలు చేపట్టారు. బ్రహ్మోత్సవాలలో ప్రతి రోజు ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు జరుగుతాయి.ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి వాహన సేవలు : తేదీ 17-04-2024 ఉదయం - ధ్వజారోహణం(మిథున లగ్నం) సాయంత్రం - శేష వాహనం18-04-2024 ఉదయం - వేణుగానాలంకారము సాయంత్రం - హంస వాహనం19-04-2024 ఉదయం - వటపత్రశాయి అలంకారము సాయంత్రం - సింహ వాహనం20-04-2024 ఉదయం - నవనీత కృష్ణాలంకారము సాయంత్రం - హనుమత్సేవ21-04-2024 ఉదయం - మోహినీ అలంకారము సాయంత్రం - గరుడసేవ22-04-2024 ఉదయం - శివధనుర్భంగాలంకారము సాయంత్రం - కళ్యాణోత్సవము/ గజవాహనము 23-04-2024 ఉదయం - రథోత్సవం సాయంత్రం 24-04-2024 ఉదయం - కాళీయమర్ధనాలంకారము సాయంత్రం - అశ్వవాహనం25-04-2024 ఉదయం - చక్రస్నానం సాయంత్రం - ధ్వజావరోహణం.26-04-2024 ఉదయం - సాయంత్రం - పుష్పయాగం.

# సిద్ధవటంలో టిడిపి నాయకులు ముమ్మర ప్రచారం

### పలువురు పార్టీలో చేరిక అడుగడుగునా నీరాజనాలు



సిద్ధవటం ఏప్రిల్ 16(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలంలో ఎస్ రాజంపేట, జ్యోతి, వంతాటిపల్లి గొల్లపల్లిగ్రామాల్లో రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగువాసి సుబ్రమణ్యం కు మద్దతుగా, తనయుడు, జానకిరామ్ ఇంటింటికి తిరుగి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు సైకిల్ గుర్తుకు ఓటు వేసి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం అభ్యర్థిని అసెంబ్లీకి పంపించాలని ప్రజలకు తెలుపుతూ ఎన్ డి ఏ కూటమిలో భాగంగా ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలకు వివరిస్తూ కొనసాగుతున్న ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు వంతాటిపల్లి మాజీ సర్పంచ్ బూసి నాగ మునిరెడ్డి వైకాపా పార్టీ వీడి తెదేపా నాయకులు సుగవాసి జానకిరామ్ సమక్షంలో పార్టీలో చేరారు ఎస్ రాజంపేట గ్రామానికి చెందిన కొంతమంది వైఎస్ఆర్ పార్టీ చెందిన కార్యకర్తలు, భవనాసి మునయ్య,, వెంకటసుబ్బయ్య, గుజ్జు ఓబయ్య, మునిరత్నం, వెంకటయ్య మరి కొంతమంది తెలుగుదేశం పార్టీలో చేరారు మాజీ సర్పంచ్ బూసి నాగముని రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి లేవని రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీకి సాధ్యమని పేద బలహీన వర్గాలు పెరిగిన నిత్యావసర ధరలతో అల్లాడిపోతున్నారని తిరిగి మా సొంత గూటికి చేరుకోవడం సంతోషకరమని ఆయన అన్నారు గ్రామాల్లో మహిళలు గ్రామ ప్రజలు అడుగు అడుగున నీరాజనాలు పలికారు ఈ కార్యక్రమంలో ఎస్ రాజంపేట మాజీ సర్పంచ్ సంజీవ రాయుడు పార్టీ సీనియర్ నేత నంద్యాల రామయ్య, తెదేపా నాయకులు పార్ల వెంకటరమణ బూసి కృష్ణారెడ్డి, నిత్య పూజ స్వామి మాజీ చైర్మన్ రాజేంద్రప్రసాద్, మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సత్యనారాయణ మాజీ జెడ్పిటిసి సభ్యులు చలమయ్య యాదవ్ పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి, సయ్యద్ జవహర్ భాష సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ ప్రతినిధులు తుర్ర ప్రతాప్ నాయుడు, మల్లు విజయభాస్కర్ రెడ్డి, బి ఓబులయ్య, తెలుగుదేశం పార్టీ మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డి మాజీ కన్వీనర్,మామిడి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పిచ్చిరెడ్డి రాజంపేట అసెంబ్లీ యువత నాయకులు రాజా నాయుడు, అసెంబ్లీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి రాష్ట్ర వాణిజ్య కార్యదర్శి గంజి సుబ్బరాయుడు మైనారిటీ అధ్యక్షులు డాక్టర్ వీరభద్రుడు, షాపింగ్ మాల్ అధినేత పుత్త బాబు, తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బూత్ కన్వీనర్లు, గ్రామ కమిటీ సభ్యులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

# అన్నమాచార్య విశ్వవిద్యాలయం ముట్టడి

### విశ్వవిద్యాలయం ఆత్మహత్యలకు నిలయంగా మారిందని విద్యార్థి సంఘాలు ధ్వజం




రాజంపేట.ఏప్రిల్. 16 (తరణం ప్రతినిధి)రాజంపేట అన్నమాచార్య విశ్వవిద్యాలయం మహిళా వసతి గృహంలో ని గదిలో అనుమానాస్పదంగా మృతి చెందిన విద్యార్థిపై సమగ్ర విచారణ జరిపించాలని నిరసిస్తూ మంగళవారం టిఎన్ ఎస్ఎఫ్ ,ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ, పిడిఎస్ యు సంఘాలకు చెందిన నాయకులు అన్నమాచార్య విశ్వవిద్యాలయం గేటు వద్ద బయట నుంచి ధర్నా నిర్వహించారు.విద్యార్థి కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న రేణుక విద్యార్థి ఆత్మహత్య పట్ల అనేక అనుమానాలు ఉన్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరలు ఆరోపించారు. అన్నమాచార్య విశ్వవిద్యాలయం చదువులకు నిలయం కాకుండా ఆత్మహత్యలకు నిలయంగా మారిందని విమర్శించారు.ఈ విద్యార్థి ఆత్మహత్య కాదు అనేక దపాలుగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరంపరం కొనసాగుతూనే ఉందన్నారు. అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఏం జరుగుతుందో నిజ నిజాలు బయటపడాలంటే రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపి ఆ అన్నమాచార్య విశ్వవిద్యాలయం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంవత్సరం కాలయాలలోనే ఇద్దరు విద్యార్థులు చనిపోవడం అంటే దీన్నిబట్టి అక్కడున్నటువంటి ఫీజులు వేధింపుల లేకుంటే మరీ ఇతర సమస్యలతో ఆత్మహత్య చేసుకుంటున్నారా అనే రీతిలో విచారణ జరిపించాలని అన్నారు. అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఉన్నటువంటి హాస్టల్ క్యాంపస్ కు ఎటువంటి అనుమతులు లేకుండా నడుపుతున్నారు. కళాశాల యాజమాన్యం రాజకీయ నాయకుల అండదండలతో తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. యాజమాన్యం ఆ విద్యార్థి రేణుక మధ్యాహ్నం వరకు కళాశాలలో హాజరైనట్టు ఒక అర్థగంటలోనే చెప్పుకోలేనంత బాధ వచ్చి ఎందుకు ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం వచ్చింది అనేది ఎవరికి అంతు చిక్కన పరిస్థితి అన్నారు. మరో పక్క సూసైడ్ నోట్ ఉందని చెప్పుతూ కేసు ను కాలేజీ యాజమాన్యం పక్కదారి పటిస్తుంది అన్నారు. అనేక అనుమానాలకు తావిస్తుందని, వీటన్నింటిని పైన రిటైర్డ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పైన చర్యలు చేపట్టాలన్నారు. ధర్నా చేస్తున్న సమయంలో కళాశాల సిబ్బంది అధ్యాపకులు మీడియాపై దృష్టిగా ప్రవర్తించి లోపలికి వెళ్లేందుకు అనుమతించకపోవడం, మీడియాతో మాట్లాడడానికి నిరాకరించడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. చివరకు కళాశాల కార్యదర్శితో ఎల్లారెడ్డి ప్రిన్సిపాల్ ఎస్ఎంవి నారాయణలు లోపలికి అనుమతించి ఇందులో కళాశాల యాజమాన్యం తప్పు పాత్ర ఏమి లేద ని విద్యార్థి సంఘ నాయకులకు జరిగిన విషయాన్ని వివరించారు. విషయం తెలుసుకున్న మన్నూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థి సంఘ నాయకులకు కళాశాల యాజమానికి సబ్జెక్టు ధర్నా ను విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చిన్న రెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్లాస్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి

రాజంపేట. ఏప్రిల్. 16 (తరణం ప్రతినిధి)అన్నమయ్య జిల్లా రాజంపేట మండలంలోని రాజంపేట,దిగువ బసి నాయుడు గారి పల్లె లోని మండల ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్నస్లాస్ పరీక్షా కేంద్రాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి సందర్శించారు.ఆయన వెంట స్థానిక మండల విద్యాశాఖ అధికారీ రఘునాథరాజు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన పథకం జగనన్న గోరుముద్ద నాణ్యతను పరిశీలించారు. మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సిబ్బంది తో భేటీ అయ్యి పలు సలహాలు సూచనలు అందజేశారు.



17.04_Thur-Tharanam 1-8.qxd 4/16/2024 7:43 PM Page 8



# త్రాగునీటి సమస్యపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

### ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్



అన్నమయ్య ఏప్రిల్ 16( తరణం బ్యూరో)వేసవిలో త్రాగునీటి ఎద్దడి నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్ అధికారులకు చూచించారు.మంగళవారం విజయవాడ, ఏపీ సెక్రటేరియట్ లోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి తాగునీటి సరఫరా, ఎంజిఎన్ఆర్ఈజిఎస్, విద్యుత్ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డిసమీక్ష నిర్వహించారు.కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిషిక్త కిషోర్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డ్వామా పీడీ మద్దిలేటి, అర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఈ సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.విడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్అభిషిక్త్ కిషోర్ అధికారులతో మాట్లాడుతూ... జిల్లాలో నీటి సమస్య తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం 80 హ్యాబిటేషన్స్ లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందని వచ్చే మే, జూన్ మాసాలలో కూడా నీటి సరఫరా చేసేందుకు వెంటనే ప్రపోజల్ పంపాలని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా రామాపురం, గాలివీడు, రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, సంబేపల్లి, చిన్నమండెం, సుండుపల్లె, బి కొత్తకోట, తంబళ్లపల్లె, ఈ 9 మండలాలలో త్రాగునీటి ఎద్దడిపై అధికారుల పర్యవేక్షణ

ఉండాలన్నారు. గ్రామపంచాయతీలు, హ్యాబిటేషన్లు మరియు మున్సిపాలిటీ పరిధిలో తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలన్నారు. ఏప్రిల్, మే, జూన్, ఈ మూడు నెలలు క్షేత్రస్థాయిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు యాక్టివ్ గా ఉండాలన్నారు.జిల్లాలోని తాగునీటి పథకాలను పరిశీలించి ఎక్కడైనా మరమ్మత్తులకు గురై ఉంటే వెంటనే చేపట్టాలని, ఇందులో ముఖ్యంగా పైప్లైన్ల లీకేజీలు, బోర్ల మరమ్మత్తులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా నీటి సమస్య ఉన్నట్లయితే ఆర్డబ్ల్యు ఎస్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9032430230 కి ఫోన్ చేసి నీటి సమస్య పరిష్కరించుకోవాలన్నారు.వేసవిలో విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం నీరు, సేమియానా, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, వంటి అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు.

# రోజు ఒక్క పార్టీ మారడం పుత్తా నరసింహారెడ్డికి తెలియదు

### జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా



కమలాపురం, ఏప్రిల్ 16!(తరణం విలేఖరి) మంగళవారంకమలాపురంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పుత్తానరసింహారెడ్డి గెలవకపోయిన మీ లాగా పార్టీలు మారడం లేదు కాబట్టే అయన కుటుంబానికి కమలాపురం టికెట్ కేటాయించారని, ఒక్క నెల కిందట బాబు దగ్గరికి వెళ్లి కండువా కప్పుకొని వచ్చిన మీరు, మీకు టికెట్ కేటాయించకపోవడముతో ఈ రోజు అయన డబ్బులకు అమ్ముడు పోయారనడం, మీరు కూడా ఒక్క శాసనసభ సభ్యునిగా వున్నారు, మీరు ఇలా మాట్లాడటం ఎంత వరకు సబబు వీరశివారెడ్డి . మాజీ మంత్రి మైసూరారెడ్డి రాజకీయాల నుండి తప్పుకొని హుందాగావ్యవహరిస్తున్నారు. మీరు కూడా అయన లాగ వుంటే బాగుంటుంది అని, అంటే కానీ ఇలా రోజుకు ఒక్క పార్టీ మారుతూ, మాటలను మార్చడం మీ లాంటి వ్యక్తికి సబబు కాదు, ఇప్పటికి మారాలని కోరుకుంటున్నాను అని కడప జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా ఈ మీడియా సమావేశములో నియోజకవర్గ రైతు అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, దివాకర్ రెడ్డి, కంకర సుబ్బారెడ్డి, యూనిట్ ఇంచార్జి రామ మునిరెడ్డి, చిన్న సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# బ్రహ్మయ్య ,బత్యాల వర్గాలను పక్కనపెట్టిన సుగవాసి





రాజంపేట.ఏప్రిల్. 16 (తరణం ప్రతినిధి)రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం దివంగతి నేత మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు వర్గాలను పక్కన పెట్టడం, నిన్న రాజంపేటలో సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశానికి రెండు వర్గాల వారిని ఆహ్వానించకపోవడం పట్ల అటు బ్రహ్మయ్య ,ఇటు బత్యాల వర్గాలకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు వారి వర్గీయులు, అభిమానులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. నిన్న జరిగిన ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశానికి హాజరైన మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి రాజంపేటలో రాజకీయ చాలా వేడిగా ఉందని ఇక్కడ రాజకీయాలు చేయాలంటే చాలా కష్టమని చెప్పకనే చెప్పారు. రాజంపేట పర్యటనలో భాగంగా మేధావులతో ఏర్పాటుచేసిన సమావేశంలో కూటమి పార్టీలైన జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీ వర్గాలు వారు అర్ధరాత్రి వరకు చెప్పిన మాటలు విని ఆయన తల పట్టుకున్నారు. ఇక్కడ రాజకీయాలు ఈ విధంగా ఉంటాయా అని తాను ఎప్పుడు ఊహించలేదని కూడా తెలిపారు. ఇది ఇలా ఉంటే తెలుగుదేశం పార్టీ తరపున రెండు పర్యాయాలూ ఎమ్మెల్యేగా విజయం సాధించి చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేసి రాజంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు మారుమూల గ్రామాల ను సైతం అభివృద్ధి చేసి రాజంపేట నియోజకవర్గ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న మాజీ మంత్రి పసుపు లేటి బ్రహ్మయ్య తో పాటు ఆయన కుమారులైనటువంటి పసుపులేటి పవన్ కుమార్, ప్రదీప్ కుమార్ లను, ఆయన వర్గానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులను కూడా ఇంతవరకు రాజంపేట టిడిపి అభ్యర్థి సుగువాసి కలవకపోవడంలో దాగివున్న ఆంతరమేమిటిని పలువురు టిడిపి శ్రేణులు విమర్శలు చేస్తున్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి అయినటువంటి బత్యాల చెంగల్ రాయుడు తోపాటు ఆయన వర్గానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులను కూడా ఇంతవరకు సుగవాసి బాలసుబ్రమణ్యం మాట వరసకైనా ఫోన్ గాని ప్రత్యక్షంగా గాని కలవకపోవడం గల కారణాలు ను వెంటనే తెలియజేయాలని మరి కొంతమంది టీడీపీ శ్రేణులు ఆరోపిస్తున్నారు. నిన్నలా మొన్న రాజంపేటకు విచ్చేసిన మీకే అంత ఉంటే రాజంపేట నియోజకవర్గం లో పది సంవత్సరాలు పాటు బ్రహ్మయ్య, ఆరు సంవత్సరాలు పాటు బత్యాల చంగల్ రాయుదులు వర్గానికి ఎంత పట్టు ఉందో ఒకసారి వెనక్కి తిరిగి చూడాలని విమర్శిస్తున్నారు. రాజంపేటకు వచ్చిన రోజే పార్టీ కార్యాలయ ప్రారంభ సమయంలో తాను అందరినీ కలుపుకొని పోతానని ఎవరిని కూడా వదిలిపెట్టనని చిన్న కార్యకర్త ఇంటికి కూడా వెళ్లి వారి మద్దతు కోరుతానని ఘంటాపదంగా చెప్పిన మీరు ఇప్పుడు బత్యాల, బ్రహ్మయ్య వర్గాలపై ఇంతవరకు కన్నెత్తి కూడా చూడకపోవడంలో అంతర్యం ఏంటని ప్రజలు అనుకుంటున్నారు. నిన్నటి వరకు మా దగ్గర ఉండి ప్రస్తుతం మీ చుట్టూ ఉన్న వారంతా ప్యాకేజీల కోసం వచ్చిన వారే తప్ప నిజంగా వారు బూతుల్లో ఏజెంట్లుగా కూర్చుని నిన్ను గెలిపించేందుకు కృషి చేసేవారు ఎంత మాత్రం కాదన్న విషయాన్ని గమనించుకోవాలన్నారు. ఉదాహరణకు ఇటీవల గంటా నరహరి కూడా నీ మాదిరిగానే రాజంపేటకు విచ్చేసి నప్పుడు ఆయన చుట్టూ ఇప్పుడు మీ దగ్గర ప్రత్యేక పాత్ర పోషిస్తూ డప్పులు కొట్టుకుంటున్న బ్యాచ్చే నని తెలిపారు. నరహరి వద్ద సుమారు మూడు నుంచి నాలుగు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టించి చివరకు ఆయనకు తప్పుడు సలహాలు ఇచ్చి మొదటగా టిడిపి నుంచి జనసేన పార్టీలో చేర్పించి ఆ తర్వాత కొద్ది రోజులకే దగ్గరుండి వైసిపి పార్టీలో చేర్పించి వచ్చి ఇప్పుడు మళ్లీ సుగవాసి పంచన చేరి మిమ్మల్ని కూడా తప్పుడు దోవలో నడిపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని రాజంపేట లో ఏ చిన్న పిల్లవాడిని అడిగినా కూడా స్పష్టంగా మీకు వివరిస్తారని కావాలంటే ఒకసారి నిజ నిర్ధారణ చేసుకోవాలని అంటున్నారు. రాజంపేటలో నిజమైన టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎవరైనా ఉన్నారంటే అది బ్రహ్మయ్య ,బత్యాల వర్గాలకు చెందినవారే నని వారు ఎప్పుడూ కూడా నీతి నిజాయితీగా ఉంటారని దీనిని గమనించు కోవాలంటున్నారు. అతి త్వరలోనే మీ దగ్గర ఉన్నటువంటి బ్యాచ్ అసలు రంగు బయటపడుతుందని సీనియర్ టిడిపి శ్రేణులు అంటున్నారు.

# పాప రాజు గారి పల్లెలో సుగవాసి ప్రసాదు బాబు ఇంటింటి ప్రచారం



అన్నమయ్య ఏప్రిల్ 16( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లోని సుండుపల్లె మండలంలోమంగళవారం పొలిమెరపల్లి గ్రామం పాపరాజు గారిపల్లె ప్రజలు ఆహ్వానం మేరకు రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం గారి సోదరుడు రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు ఇంటింటి ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు,.ప్రసాద్ బాబు మాట్లాడుతూ మా అన్న రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం కు తమ సంపూర్ణ మద్దతు ఇచ్చి రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారిని ప్రసాద్ బాబు కోరారు.

# బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహణ

### ఏప్రిల్ 17, 18వ తేదీల్లో కవి సమ్మేళనం

ఒంటిమిట్ట ఏప్రిల్ 16 తరణం విలేఖరి ఆంధ్ర భద్రాద్రి ఒంటిమిట్ట శ్రీకోదండ రాముని బ్రహ్మోత్సాలు రేపటి నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉత్సవాలకు అంకురార్పణ నిర్వహించారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి పర్వదినం, శ్రీ పోతన జయంతిని పురస్కరించుకుని టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 17, 18వ తేదీల్లో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు కవి సమ్మేళనం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏప్రిల్ 17వ తేదీ ప్రముఖ పండితులు శంకర్ - భాగవతం ప్రాశస్త్యం, ఎం.నారాయణ రెడ్డి %-% గజేంద్రుని ఆక్రందన, డా. సుమన - మందోదరి హితబోధ, గోపాలకృష్ణ శాస్త్రి - సీతా స్వయంవరం, శివ శంకర్ %-% రుక్మిణి సందేశం, శివారెడ్డి %-%ఒంటిమిట్ట రామాలయం ప్రాశస్త్యం అంశాలపై కవి సమ్మేళనం జరుగుతుంది. అదేవిధంగా ఏప్రిల్ 18వ తేదీ రాంప్రసాద్ రెడ్డి - ఒంటిమిట్ట రామాలయం ప్రాశస్త్యం, వెంకటరమణ - హనుమత్ సందేశం, నీలవేణి - రంతి దేవుని చరిత్ర, వెంకటేశ్వర ఆచారి- శ్రీ రామ లక్ష్మణుల సోదర ప్రేమ, మధుసూదన్ - శ్రీకృష్ణ లీల, మల్లికార్జున రెడ్డి - జానకి సందేశం, నరసింహులు - రామరాజ్యం జగన్నాథ్ - సుందరకాండ అంశాలపై కవి సమ్మేళనం నిర్వహిస్తారు. శ్రీ కోదండరామస్వామి



ఆలయ ప్రాంగణంలో వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10 నుండి రాత్రి 9 గంటల వరకు ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# స్వచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి కవాత్ నిర్వహించిన పోలీసులు



లక్కిరెడ్డిపల్లె ఏప్రిల్ 16 తరణం విలేఖరిరాబోయే సార్వతిక వెన్నెలలో ప్రజలు ఎలాంటి రాజకీయ నాయకుల ఒత్తులకు భయపడకుండా స్వచ్ఛంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సిఐ గంగాధర్ బాబు ఎస్సై ఎం విష్ణువర్ధన్ ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం కుర్నూతుల గ్రామంలో ఎగువ వడ్డే పల్లె వెంకటరామరాజు గారి పల్లి సమేతమైన గ్రామాలలో కేంద్ర ఆలు సి ఆర్ పి ఎస్ పి కమాండ్ విక్రమ్ ఆధ్వర్యంలో కవర్ నిర్వహించారు గ్రామాలలో అక్రమ మద్యం విక్రయాలు కొత్త వ్యక్తుల సమాచారం మద్యం సేవించే అల్లర్లు సృష్టించే వెంటనే కేసులు బనాయిస్తున్నారు రాత్రివేళ నూతన వ్యక్తులు కనిపించే వెంటనే పోలీసులు తెలియజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కేంద్ర బలగాలు సిఆర్పి స్థానిక పోలీసులు పాల్గొన్నారు

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.